సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/

గురువారం • 3 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 159 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

జన్మభూమి ప్రమాణాలు



అదేం కుదరదు

ఏపీ హైకోర్టు న్యాయవాదులకు 'సుప్రీం'లో చుక్కెదురు



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదులకు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఉమ్మడి హైకోర్టు విభజనపై దాఖలైన రిట్ పిటిషన్‌ను భారత దేశ అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఏపీలో మౌలిక వసతుల కల్పన పూర్తయ్యేవరకు విభజన వాయిదా వేయాలని ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ వేసింది. దీనిపై బుధవారం విచారణ జరిపిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. కాగా ఇప్పటికే తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు సీజేలు వేర్వేరుగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. కాగా, అరకొర వసతులతో ఏపీ రాజధానిలో హైకోర్టును ఆదరాబాదరాగా ఏర్పాటు చేసిన సంగతి విధితమే. తాత్కాలిక భవనాల పేరిట ఇరుకు గదులలో అత్యున్నత న్యాయ స్థానాన్ని ఏర్పాటుచేయడం పట్ల విమర్శలు ఓ వైపు వెల్లువెత్తుతూంటే, మరోవైపు న్యాయ వాదులు, సిబ్బంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సదుపాయాలు పూర్తిగా చేసేంతవరకూ కొంతకాలం విభజన వాయిదా వేయాలన్న వారి కోరికను సుప్రీం కోర్టు కొట్టివేసింది. న్యాయవాదులకు

మిగతా 2లో

శరణం లేని అయ్యప్ప

శబరిమల ఆలయంలోకి ప్రవేశించిన మహిళలు

శబరిమల: మహిళలు చరిత్ర సృష్టించారు. అనుకున్నది సాధించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల తర్వాత మొదటిసారి మహిళలు అయ్యప్ప ఆలయ ప్రవేశం చేశారు. ఎన్నో ఒడిదుడుకులు, తిరస్కారాల తర్వాత ఇద్దరు మహిళలు ఆలయంలోకి వెళ్లారు. వీరిద్దరూ 50 సంవత్సరాలలోపు వాళ్లే కావడంతో కోర్టు ఉత్తర్వులను అమలు జరిపినట్లైంది. పోలీసుల సాయంతోనే వాళ్లు ఆలయంలోకి వెళ్లడం విశేషం. బిందు, కనకదుర్గ అనే ఇద్దరు ఈ తెల్లవారుజామున 3:45 గంటలకు ఆలయంలోకి వెళ్లారు. ఇటీవల వీళ్లు ఒకసారి విఫలయత్నం చేశారు. అప్పుడు అయ్యప్ప భక్తులు వీరిని అడ్డుకున్నారు. నిన్న మహిళా సంఘాలు కేరళ వ్యాప్తంగా మానవహారం నిర్వహించిన తర్వాత ఇప్పుడు పోలీసులు, ప్రభుత్వం కూడా సానుకూలంగా



వ్యవహరించినట్లు తెలుస్తోంది. కొందరు యూనిఫాంలో ఉన్న పోలీసులు, మఫ్టీ పోలీసులు వారిని స్వయంగా ఆలయ గర్భ గుడిలోకి తీసుకెళ్లి దర్శనం చేయించారు. తెల్లవారుజామున కావడంతో భక్తుల

మిగతా 2లో

గిరిజన సంక్షేమ శాఖ ఇంటర్ కోపరేషన్



పదహారు వేల కోట్ల ఫలహారం

గిరిజనం సొమ్ముతో ప్రైవేటు సోకు

విశాఖ ఏజెన్సీలో అధికారుల నిర్వాకం

ప్రత్యేక ప్రతినిధి

వడ్డించేవారు మనవారైతే కడపంక్తిలో కూర్చున్నా మృష్టాన్నభోజనమే దక్కుతుంది. ఇపుడు తెలుగుదేశం ప్రభువుల జమానాలో సైతం అచ్చంగా అదే జరుగుతోంది. కావాల్సిన వారికి దండీగా నజరానాలు సమకూరుస్తూ ఏలికలు ఎర్ర తివాచీలు పరుస్తున్నారు. సర్కారీ సొమ్మును అయినవారికి అప్పగిస్తూ పండగ చేసుకోమంటున్నారు. గిరిజనుల కోసం కేటాయించిన పెద్ద మొత్తాన్ని కూడా ఈ విధంగా సమర్పించడం చూస్తూంటే బడుగులపైన ప్రేమ కంటే స్వపక్షీయులపైన మమకారమే అధికమని తెలుస్తోంది. విశాఖ ఏజెన్సీలో ఈ రకమైన భారీ నజరానాను కొద్ది నెలల క్రితమే ఓ ఎన్జీవో సంస్థకు అందించి మేమింతేనంటూ మరోమారు గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రుజువు చేసుకున్నారు. ఎటువంటి నిబంధనలు, పద్దతులు లేకుండా హడావుడిగా చేసుకున్న ఈ ఒప్పందం ఇపుడు వివాదాస్పదమవుతోంది. కీలకమైన అధికారులు లేని సమయం చూసి మరీ కట్టబెట్టిన ఈ కాంట్రాక్టు వెనక కథ ఏంటన్న దానిపైన కూడా పెద్ద రచ్చ సాగుతోంది. విశాఖ జిల్లా ఏజెన్సీలోని చింతపల్లి మండలంలో కాఫీ గింజల కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన లావాదేవీలను నిర్వహించేందుకు ఈ మధ్యనే రాష్ట్ర ప్రభుత్వం ఓ అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దాని ప్రకారం ఇంటర్ కోపరేటివ్ సోషల్ డెవలప్‌మెంట్ ఇండియా (ఐసిఎస్‌డిఐ) అనే స్వచ్ఛంద సంస్థతో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన గిరిజన సంక్షేమ శాఖ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం మేరకు పదహారు కోట్ల రూపాయల నిధులను ఐసిఎస్‌డిఐకి కేటాయించేసింది. గిరిజన ఉప ప్రణాళిక నిధుల నుంచి వీటిని మంజూరు చేసి మరీ అప్పగించేశారు. అందులో సగం నిధులు తొమ్మిది కోట్ల రూపాయలను కూడా తక్షణం మంజూరు చేసేశారు కూడా. ఈ ఒప్పందం జరిగినపుడు కీలకమైన అధికారులుగా ఉన్న గిరిజన సహకార సంస్థ (జీసీసీ) మేనేజింగ్ డైరెక్టర్ బాబూరావునాయుడు కానీ పాడేరు ప్రాజెక్టు అధికారి డికె బాలాజీ కానీ లేకపోవడం విశేషం. అక్టోబర్ నెలలో ఈ ఒప్పందం జరిగినపుడు ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఎస్ఎస్ రావత్, ట్రైకార్ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్రబాబు మాత్రమే ఉండడం గమనార్హం. వీరి సమక్షంలోనే ఈ ఒప్పందం జరగడంతో పలు అనుమానాలు కలుగుతున్నాయి. ఇంత పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగం చేస్తూ అసలు ఏ మాత్రం అర్హత లేని ఎన్జీవో సంస్థకు ఉన్నఫళంగా అప్పగించాల్సిన అవసరం ఏమొచ్చిందని దీనిపై గిరిజన సంఘాలు గట్టిగా ప్రశ్నిస్తున్నాయి. బంగారం లాంటి జీసీసీ ఓ వైపు ఉండగా, గిరిజన ఉత్పత్తులను ప్రమోట్ చేసేందుకు వేరే ఎన్జీవో సంస్థ ఎందుకు అవసరమైందన్న దానిపైన కూడా గిరిజన సంక్షేమ శాఖ నుంచి జవాబు లేదు. అంటే అప్పనంగా నిధులను తరలించేందుకే ఈ ప్రైవేటు భాగోతాన్ని తెరపైకి తెచ్చారన్నది సుస్పష్టంగా తెలిసిపోతోంది. ఇక, పెద్ద పీట వేసి మరీ పదహారు కోట్లను ఫలహారంగా అప్పగించిన ఐసిఎస్‌డిఐ సంస్థకు అవినీతి మచ్చ బాగా ఉందంటున్నారు. గత ఏడాది నవంబర్ 3నఈ ఎన్జీవో సంస్థను బ్లాక్ లిస్టులో పెడుతూ ఐక్యరాజ్యసమితి ఆదేశాలు జారీ చేసింది. స్వచ్ఛంద సంస్థ ముసుగులో ఐసిఎస్‌డిఐ అవినీతి కార్యకలాపాలను చేస్తోందన్న కారణంగా ఐక్యరాజ్యసమితి నిధులను సైతం నిలుపుదల చేస్తూ బ్లాక్ లిస్ట్‌లో పెట్టేసింది. అటువంటి సంస్థను కోరి మరీ తీసుకువచ్చి గిరిజన నిధులను దారాదత్తం చేయడమేంటని గిరిజన సంఘాల ప్రతినిధులు గుస్సా అవుతున్నారు. ఇక ఇక్కడ ఇంకో మతలబు కూడా ఉంది. ఐసిఎస్‌డిఐ పేరిట గిరిజన సంక్షేమ శాఖ ఒప్పందం కుదుర్చుకుంటే మార్చి తరువాత ఈ స్వచ్ఛంద సంస్థ పేరూ ఊరు కూడా మారిపోతుందట. ప్రోగ్రెసివ్ ఇన్ ప్రోస్పెరటీ అన్న పేరుతో ఆ తరువాత ఇదే సంస్థ చలామణీ అవుతుందట. మరి, ఈ కొత్త పేరుతో ఉన్న సంస్థ పాత ఒప్పందం ఎంతమేరకు కట్టుబడి ఉంటుంది, ఆ సంస్థ బోర్డు తిప్పేస్తే ఒప్పందం అమలుకు ఎవరిని అడగాలన్న దానిపైన కూడా గిరిజన సంక్షేమ శాఖకు అసలు స్పష్టత లేదు, అంటే దోచుకోమని కోరి మరీ చెప్పి నిధులు

మిగతా 2లో

పక్కాప్లాన్ తోనే...

2 లో

జగన్ హత్యాయత్నం కేసులో కీలక ఆధారాలు



బీసీలకు బాబు టోపీ

వైసీపీ బీసీ రాష్ట్ర అధ్యయన కమిటీ చైర్మన్ కృష్ణమూర్తి • త్వరలో బీసీ గర్జన సభ



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : రాష్ట్రవ్యాప్తంగా 52 శాతం వున్న బీసీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర అన్యాయం చేస్తున్నారని వైసీపీ బీసీ రాష్ట్ర అధ్యయన కమిటి చైర్మన్ జంగా కృష్ణమూర్తి విమర్శించారు. బీసీల ఓట్లతో గద్దెనెక్కిన చంద్రబాబు కనీసం బీసీలను పట్టించుకోకపోవడం బాధాకరమ న్నారు. సీతమ్మధార కేఎస్ఆర్ ఫంక్షన్ హాలులో వైసీపీ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో బీసీ అధ్యయన కమిటీ సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీలకు ఆదరణ పథకం క్రింద చేతివృత్తి పనిముట్ల పంపిణీ పేరుతో కేవలం టీడీపీ కార్యకర్తలకు మాత్రమే అందించార న్నారు. బీసీలలో వున్న 139 కులాల్లో కేవలం కొన్ని కులాల వారికే న్యాయం జరుగుతోందని, మిగతా బాగా వెనుకబడిన కులాలవారికి కూడా న్యాయం జరగాలంటే అది ఒక్క

మిగతా 2లో

జగమేమాయ!



కొత్తఏడాది ప్రజలు సంతోషంగా ఉండడానికే ఈనిర్ణయాలు....ఎలక్షన్ల వరకూ.!

విశాఖ దండగోత్సవ్

రూ. 3.50 కోట్లు ఏం చేశారు ? • రూ. కోట్లు ఖర్చుచేసినా కానరాని ఫలితం

స్థానిక కళాకారులంటే.. అంత అలుసా...! • తుస్సుమనిపోయిన ఉత్సవం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ :

ప్రభుత్వం క్లాప్ కొట్టగా.. జిల్లా మంత్రి గంటా శ్రీనివాసరావు స్వీయ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న "విశాఖ ఉత్సవ్" అట్టర్ ఫ్లాప్ అయిపోయింది. అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని చెప్పుకొచ్చిన విశాఖ ఉత్సవ్ తుస్సు మనిపోయిందని, కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా అయి పోయాయంటూ ప్రేక్షకలోకం కస్సుబుస్సుమంటోంది. మూడు రోజులు ముచ్చటకు మూడున్నర కోట్ల రూపాయలు మంచినీరులా వెచ్చించినట్టు ఇప్పటికే తేలిపోయింది. విశాఖ సంస్కృతి, సాంప్రదాయం, గొప్పతనం చాటిచెప్పేందుకు దోహదపడుతుందని భావించిన 'విశాఖ ఉత్సవ్"

మిగతా 2లో

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | గురువారం 3-1-2019

బీసీలకు బాబు టోపీ

(మొదటిపేజీ తరువాయి)

వైసీపీతోనే సాధ్యమన్నారు. కేవలం ఓట్లకోసం వాడుకుని, రాజకీయాల్లో సముచిత స్థానం ఇవ్వడం లేదన్నారు. జగన్మోహనరెడ్డి పాదయాత్ర బీసీ భరోసాయాత్రలా వుందన్నారు. బీసీల ఆర్థిక వృద్ధికోసం కార్పొరేషన్ ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. అతి త్వరలో వైసీపీ ఆధ్వర్యంలో జగన్‌మోహనరెడ్డి నాయకత్వంలో బీసీ గర్జన సభ నిర్వాహిస్తారన్నారు.. రాబోయే జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో పార్టీలకతీతంగా బీసీలందరికీ న్యాయం జరగుతుందన్నారు.వెనుకబడిన కులాలవారందరికీ వైసీపీ నేత జగన్ మోహనరెడ్డితోనే న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. బీసీ ఉపకులాలలో వున్న ఆర్థిక,సామాజిక పరిస్థితులపై పూర్తిగా చర్చించి నివేదిక తయారుచేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే గుంటూరు,నెల్లూరు, అనంతపురం,కాకినాడ,ఏలూరు తదితర ప్రాంతాల్లో అధ్యయన కమిటీ సమావేశాలు నిర్వహించామన్నారు. ఈనెల నాల్గవతేదీన అనకాపల్లి పార్లమెంటునియోజకవర్గంలో అధ్యయన కమిటీ సమావేశం నిర్వహిస్తామన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారిగా సేకరించిన సమస్యల్నింటినీ నివేదిక తయారుచేసి గర్జన సభలో జగన్‌మోహన రెడ్డికి ఇవ్వడం జరుగుతొందన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ పార్లమెంటు బీసీ విభాగం అధ్యక్షుడు కంచెర్ల రామస్వామినాయుడు, వైసీపీ నేతలు మళ్ల విజయప్రసాద్,కైనాల విజయకుమార్, వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్, డాక్టర్ రమణమూర్తి, కేకే రాజు,కోలా గురువులు, తిప్పల నాగిరెడ్డి, అక్కరమాని విజయనిర్మల, కొయ్య ప్రసాదరెడ్డి మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి,అధ్యయన కమిటీ ప్రతినిధులు అవాల మునసయ్య, నర్సయ్యగౌడ్, ఫక్కీదివాకర్,అధికసంఖ్యలో బీసీ నేతలు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

పక్కా ప్లాన్‌తోనే

జగన్‌పై హత్యాయత్నం కేసులో కీలక ఆధారాలు:సీపీ

విశాఖపట్నం,న్యూస్‌లీడర్:వైసీపీ అధ్యక్షుడు హత్యాయత్నం కేసులో పోలీసులు కీలక విషయాలు సేకరించారు. ఇప్పటివరకూ సేకరించిన సమాచారాన్ని బుధవారం పోలీస్‌కమీషనర్ సమావేశమందిరంలో మీడియాసమావేశం ఏర్పాటుచేసి విలేకరులకు వివరించారు. లేఖ రాసిన వారి పేర్లను గతంలో పోలీసులు వెల్లడించారని,ఇప్పుడు ఫోరెన్సిక్‌ల్యాబ్ వారుకూడా అవే పేర్లను నిర్ధారించారన్నారు. జగన్మోహనరెడ్డి పై హత్యాయత్నానికి ముందు 45రోజుల నుంచీ ముద్దాయి నిఘా పెట్టాడని సీపీ మహేష్‌చంద్ర లడ్డా తెలిపారు. హత్యాయత్నానికి ఉపయోగించిన కత్తిని రెండుసార్లు స్టెరిలైజ్ చేసి ఆనవాళ్లు దొరక్కుండా వుండేందుకు ప్రయత్నించాడని విచారణలో తేలిందన్నారు. గర్లఫ్రెండ్ వున్న ఫ్లెక్సీని ముద్దాయి ఇంటిముందు ఏర్పాటుచేసుకున్న విషయంపై ఫ్లెక్సీతయారుచేసిన వారిని సంప్రదించగా ఆ గడ్డ బొమ్మ తనకి ఇవ్వమని, దానిని కూడా ఫ్లెక్సీలో వుంచాలని ముద్దాయి శ్రీనివాస్ చెప్పాడన్నారు. ముద్దాయి బ్యాంకుఖాతాలు పరిశీలించగా కేవలం ఐదువేల రూపాయిలు మాత్రమే వున్నాయని, అధికమొత్తంలో ఎలాంటి లావాదేవీలు జరగలేదని వెల్లడించారు. ఈసమావేశంలో డీసీపీ 2 అడ్మిన్ నయీమ్ అస్మి, ఏసీపీ నార్త్ నాగేశ్వర్రావు, ఏసీపీ లంకా అర్జున్,సిఐలు పాల్గొన్నారు.

బాబు శ్వేతపత్రాలు సత్యదూరం: ఉండవల్లి

రాజమండ్రి: చంద్రబాబు శ్వేతపత్రాలు సత్యదూరమని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్‌పై ఎందుకు శ్వేతపత్రం విడుదల చేయలేదని ప్రశ్నించారు. శ్వేతపత్రంలో వెల్లడించిన ఎల్ఈడీ బల్బుల కాంట్రాక్టులో భారీ దోపిడీ జరిగిందని ఆరోపించారు. శ్వేతపత్రాలపై ఎవరితోనైనా చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. చంద్రబాబు తెలంగాణలో ప్రచారానికి వెళ్లకుండా ఉంటే ఫలితాలు మరోలా ఉండేవని అభిప్రాయపడ్డారు. కూటమి గెలిస్తే చంద్రబాబు క్రెడిట్ తన ఖాతాలో వేసుకోవాలని చూశారని ఉండవల్లి విమర్శించారు.

ఇంటర్ కోపరేషన్

(మొదటిపేజీ తరువాయి)

మంజూరు చేసినట్లుగా మొత్తం తతంగం ఉన్నట్లుగా కనపిస్తోందని అంటున్నారు. ఎంఓయూలు సైతం చెల్లవని తెలిసినా ఇంత నిర్భీతిగా ఈ ఒప్పందానికి బరితెగించిన అధికారులపైన ఏ రకమైన చర్యలు ఉంటాయన్న దాని మీద ఇపుడు అందరు గట్టిగా డిమాండు చేస్తున్నారు. చర్యలకు డిమాండు. ఇదిలా ఉండగా, ఇంతటి అవకతవకలతో కూడిన ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండు చేస్తూ భారతీయ ఆదివాసీ సమాఖ్య ఇప్పటికే ఫిర్యాదు చేసింది. రాష్ట్ర ఎస్టీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ, జాతీయ ఎస్టీ ఎస్సీ కమిషన్ చైర్మన్ నందగోపాలసామి, రాష్ట్ర హ్యూమన్‌రైట్స్ కమిషన్‌తో పాటు, సంబంధిత శాఖలకు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేయాలని కోరినట్లుగా సమాఖ్య అధ్యక్షుడు రామగోపాల్ చెప్పారు. అదే విధంగా ఈ స్థాయిలో గిరిజన నిధుల దుర్వినియోగం జరగడంపట్ల మాజీ ఐఏఎస్ అధికారి ఇఎస్ శర్మ కూడా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శికి లేఖ రాశారు. గిరిజన నిధులు పక్కతోవ పట్టకుండా చూడాలని కోరారు.

అదేం కుదరదు

(మొదటిపేజీ తరువాయి)

ఆ విధంగా కోరిన న్యాయం దక్కలేదిపుడు. ఇక, దేశ అత్యున్నత న్యాయస్థానం సూచన మేరకు అక్కడే పనిచేసుకోవాలన్నమాట.

అక్కడ హైకోర్టు ఏర్పాటు దారుణం

రాయలసీమకు రావాల్సిన హైకోర్టును అమరావతిలో ఏర్పాటు చేయటం దారుణమని కాంగ్రెస్ నేత తులసిరెడ్డి మండిపడ్డారు. రాయలసీమలో కనీసం హైకోర్టు బెంచ్ అయినా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని తులసిరెడ్డి అన్నారు.

శరణం లేని అయ్యప్ప

(మొదటిపేజీ తరువాయి)

నుంచి వ్యతిరేక రాలేదని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఆలయంలోని మహిళలు ప్రవేశించడంతో సంప్రోక్షణ నిమిత్తం శబరిమల ఆలయాన్ని మూసివేశారు. ఈ తెల్లవారుజామున 3.45 గంటలకు ఇద్దరు మహిళలు ఆలయ ప్రవేశం చేసి అయ్యప్పస్వామిని దర్శించుకున్న విషయం తెలిసిందే. ఆలయ నిబంధనలకు వ్యతిరేకంగా 40 ఏళ్ల మహిళలు ఆలయ ప్రవేశం చేయడంతో అపవిత్రంగా భావించిన పూజారులు, నిర్వాహాకులు ఆలయ శుద్ధీకరణకు పూనుకున్నారు. ఇందు నిమిత్తం ఆలయాన్ని తాత్కాలికంగా బంద్ చేశారు. 50 ఏళ్ల లోపు మహిళా భక్తులను అయ్యప్ప ఆలయంలోకి అనుమతించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలతో శబరిమలలో రణ నినాదాలు మార్మోగుతూనే ఉన్నాయి. అయ్యప్ప దర్శనానికి వచ్చే మహిళలను భక్తులు అడ్డుకుంటూనే ఉన్నారు. ఈనేపథ్యంలో ఇద్దరు మహిళా భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారనే వీడియో వైరల్ గా మారింది. పోలీస్ ఎస్కార్ట్‌తో 40 ఏళ్ల లోపు వయసున్న కనకదుర్గ, బిందు అనే మహిళా భక్తులు తెల్లవారుజామున ఆలయంలోనికి ప్రవేశించినట్లు సమాచారం. నల్లటి దుస్తులు ధరించిన ఈ ఇద్దరు భక్తులు అర్ధరాత్రి పంబ బేస్ క్యాంప్ నుంచి బయలుదేరి స్వామి సన్నిధికి చేరుకున్నారట. తెల్లవారుజామున 3 గంటల 45 నిమిషాలకు స్వామివారిని దర్శించుకున్నట్లు సమాచారం.

File No.REV-ULCOSLM(NOC)/389/2018-SA3(ULC3)-VSKPCO

ఎస్.ఎల్. నెం. 4 /2017/సీ.స. | జిల్లా కలెక్టర్‌వారి కార్యాలయము
తేది : 26-12-2018 | విశాఖపట్నం

పత్రికా ప్రకటన

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీ షేక్ మౌళ తండ్రి అబ్దుల్ అజీం గారు ఈ క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

గ్రామము పేరు	సర్వే నెంబరు	విస్తీర్ణము	
బుచ్చిరాజుపాలెం	70/1A	31.71 చ.మీటర్లు	ప్లాటు నెం. PG1B
	70/2	132.56 చ.మీటర్లు	

పైన తెలిపిన భూమికి ''నిరభ్యంతర ధృవీకరణ పత్రము'' (NOC) మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయం, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

G. SRIJANA
జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటెంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్, విశాఖపట్నం

విశాఖ దండగోత్సవ్

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి గంటా స్వంతప్రాపకానికి, తమ పలుకుబడిని మరింత విస్తృతం చేసుకునేందుకు, తమ అనుచరులకు లబ్ధి చేకూర్చేందుకే ఈ విశాఖ ఉత్సవ్ వేదిక అయిందన్నది కూడా ఇదివరకే చెప్పుకున్నాం. తమ దత్త గుత్తేదారు సంస్థ ' ఈ-ఫ్యాక్టరీ"కోసమే ఈ ఉత్సవం అంతా అంటూ లోకం కూడా కోడైకూసింది. అవన్నింటిని అటు మంత్రివర్యులుగాని, ఇటు జిల్లా అధికార యంత్రాంగంగాని పట్టించుకోకుండా అధికారదర్పం ప్రదర్శించిన సంగతి కూడా తెలిసిందే.మరీ ముఖ్యంగా విశాఖ ఉత్సవ్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే సాంస్కృతిక కార్యక్రమాల్లో స్థానిక కళాకారులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం, మాటపడకుండా కంటితుడుపు చర్యగా ఈ సారి కొద్ది మంది కళాకారులకే అవకాశం ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే విశాఖ ఉత్సవ్ నిర్వాహాకుల పక్షపాత ధోరణి బయటపడిం ది. ఉత్సవాల్లో బయట కళాకారులకు కంచంలోను, స్థానిక కళాకారులకు ఆకుల్లోను వడ్డన చేశారు.ముక్కు మొఖం తెలియని కొందరినీ ఇక్కడకు తీసుకువచ్చి లక్షలాది రూపాయలు పువ్వుల్లో పెట్టి మరీ ఇచ్చారు. పెద్దగా ప్రాచుర్యం లేని బయట కళాకారులను విశాఖ ప్రజలకు గొప్పగా చూపించే ప్రయత్నం చేశారు.అదే సందర్భంలో మూడు రోజులు "విశాఖ ఉత్సవ్" వేదికపై తమ సొంత గడ్డపై తమ కళానైపుణ్యాన్ని ప్రదర్శించిన స్థానిక కళాకారులను మాత్రం పలుచన చేశారు.ప్రతి ఏటా తమకు అవకాశం ఇవ్వాలంటూ కోరుతూ వసున్న కళాకారులకు ఈ సారి జనం నుండి మరింత వ్యతిరేకత ఎదురుకాకుండా మొక్కుబడిగా కొద్ది మందికే అవకాశం ఇచ్చారు. అయితే గుడ్డికన్నా, మెల్ల నయం అన్న చందాన ఇక్కడి వారు కాస్త సర్దుకుపోయారు.అయితే ప్రదర్శనలు ఇచ్చిన కళాకారులకు ఇచ్చే పారితోషికం విషయంలో అధికారులు,నిర్వాహకులు తమ బుద్ధి బయటపెట్టారు. వారికి ఇచ్చే పారితోషికమే చాలా తక్కువ. అయితే దాంట్లోను సగం మాత్రం చేతిలో పెట్టి సర్దుకుపోమని సెలవిచ్చారు. పాపం చేసేది లేక స్థానిక కళాకారులు వెనుతిరగాల్సి వచ్చింది. దీన్ని బట్టి విశాఖ కళాకారులకు మన ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం, మరీ

ముఖ్యంగా కళాకారులంటే తనకు పంచ ప్రాణాలని, కళ, కళాకారులు తనకు రెండు కళ్లని, వారికి తగిన ప్రోత్సాహం అందిస్తామని, ప్రభుత్వం అందుకోసమే పనిచేస్తుందంటూ అదును దొరికినప్పుడల్లా ఊదరగొట్టే మన జిల్లా మంత్రి గంటా శ్రీనివాసరావు వైఖరి బయటపడింది.గంటా తలుచుకుంటే ఖచ్చితంగా స్థానిక కళాకారులకు ఈ విశాఖ ఉత్సవ్‌లో ప్రముఖమైన స్థానం కల్పించే వీలుంది. అయితే తన పరిచయాలను విస్తృతంగా చేసుకునేందుకు, రాజకీయ ఎత్తుగడకు ఈ ఉత్సవ్ వేదిక అయిందంటూ పలువురు పేర్కొంటున్నారు. ఇదిలావుండగా విశాఖ ఉత్సవ్‌ను అంగరంగ వైభవంగా నిర్వహించేస్తామంటూ ప్రకటనలు చేసిన అధికారులు, కోట్లాది రూపాయలు ఖర్చుచేసినా ఆశించిన ఫలితాలు సాధించలేకపోయారు. ఆద్యంతం ఉత్సవం తుస్సుమనిపోయింది. ఉత్సవ్‌ను తిలకించేందుకు వచ్చేవారికి ఏమాత్రం సంతృప్తి నివ్వలేకపోయారు. మూడు రోజులు పాటు ఉత్సవాల్లో తగిన సౌకర్యాలు, ఆకట్టుకునే కార్యక్రమాలు లేవు. ఈ ఉత్సవ్ మూలంగా జీవీఎంసీ, వీఎంఆర్‌డీ, ప్రభుత్వ శాఖలతో పాటు ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా 50 లక్షల రూపాయలు నిధులు వెచ్చించింది. మొత్తంగా ఈ మూడు రోజులు వేడుకలకు 3.50 కోట్ల రూపాయలు ఖర్చుచేశారు. అయితే ఉత్సవం నిర్వహణను సైతం గత మూడు సార్లు అవకాశం కల్పించిన 'ఈ-ఫ్యాక్టరీ' సంస్థకే అప్పగించడం, ఈ సంస్థ అధికారపార్టీ ముఖ్యులకు అంత్యంత ఆప్తులన్న సంగతి కూడా తెలిసిందే. దీంతో నిర్వాహాకులు ఈ నిధులను మంచి నీళ్లు ఖర్చుచేసినట్టు తెలిసింది. అవసరమైన చోట ఖర్చు తగ్గించి, అనవసర ఖర్చులకు వెళ్లడంతో పాటు స్వంత లాభాలకు పాకులాడినట్టు తెలుస్తోంది. ఇక్కడ విశాఖ ఉత్సవ్ విజయవంతం చేయాలన్న తపన కంటే, ఈ ఉత్సవ్ ద్వారా తమకు ఎంత ప్రయోజనం కలిగిందన్నదే ప్రధానంగా తీసుకున్నట్టు తెలుస్తోంది. గతంలో విశాఖ ఉత్సవ్, ఇతరత్ర కార్యక్రమాల్లో పలువురు సినీ ప్రముఖులను ఇక్కడకు తీసుకురావడం ద్వారా జనంలో ఉత్సాహం నింపేవారు. అయితే విశాఖ ఉత్సవ్ వేదికగా ఒక సినిమా ఆడియో ఫంక్షన్ ఏర్పాటు చేయడం విశేషం.ఈ వేదిక ద్వారా ఆ సినీ నిర్మాతకు ఆడియో రిలీజ్ ఫంక్షన్ ఖర్చు తప్పిందని పలువురు ఎద్దేవా చేస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రయివేటు సినిమా ఆడియో ఫంక్షన్ ఏంటంటూ పలువురు పెదవి విరుస్తున్నారు. ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ప్రేక్షకులు వచ్చినప్పటికీ, వారికి ఉత్సవ్ నిర్వాహాకులు ఏర్పాటుచేసిన కార్యక్రమాలు, స్టాల్స్ అంతగా రుచించలేకపోయినా, ఉత్సవ్‌లో ఈ ప్రాంతానికి చెందిన పలువురు కళాకారులు, సంస్థలు ఏర్పాటుచేసిన పలు స్టాల్స్ మాత్రం వారిలో కాస్త సంతృప్తిని తీసుకురాగలిగాయి.ఏది ఏమైనా విశాఖ ఉత్సవ్ ఎవరికి కోసం చేశారన్న ప్రశ్నలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

స్థానిక కళాకారులకు మాత్రం ఈ ఉత్సవాలు అత్యంత నిరుత్సాహానికి గురిచేశాయి. బయట ప్రాంతాల్లో తమ ప్రదర్శనలకు, తమకు ఎంతో ఆదరణ వున్నప్పటికీ, స్వంత గడ్డపై మాత్రం సముచిత స్థానం కల్పించడం లేదంటూ వారు వాపోతున్నారు. ప్రజాభీష్టానికి, స్థానిక కళాకారులకున్న ఇమేజ్‌ను ఈ ఉత్సవాల్లో ఉపయోగించుకొని వుంటే ఉత్సవాలు విజయంతం అయి వుండేవని, ప్రభుత్వం ప్రజాధనాన్ని ఎలా దుర్వినియోగం చేస్తుందో ఇదో మచ్చుతునక అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

కొనసాగుతున్న పాక్ కవ్వింపులు

శ్రీనగర్: జమ్మూ కశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వద్ద పాకిస్తాన్ రేంజర్ల కవ్వింపులు కొనసాగుతున్నాయి. పూంచ్ సెక్టార్‌లో వరుసగా రెండోరోజు బుధవారం పాక్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. ఎల్వోసీని అనుకుని ఉన్న భారత సైనిక పోస్టులపై ఇవాళ ఉదయం కాల్పులకు తెగబడింది. అయితే ముందు నుంచే అప్రమత్తంగా ఉన్న భద్రతా దళాలు పాకిస్తాన్‌కు ధీటుగా జవాబు చెప్పినట్టు ఆర్మీ వెల్లడించింది. కాల్పుల కారణంగా జరిగిన నష్టంపై ఇంకా సమాచారం లేదు. మరోవైపు ఎల్వోసీ సమీపంలోని బాగ్ సెక్టార్ వద్ద భారత్‌కు చెందిన ఓ డ్రోన్‌ను కూల్చివేశామంటూ పాక్ చేస్తున్న ఆరోపణలను భారత ఆర్మీ కొట్టిపారేసింది. కాగా మంగళవారం కొత్త సంవత్సరం రోజు కూడా పూంచ్ జిల్లాలోని ఎల్వోసీ వద్ద పాక్ రేంజర్లు కాల్పులకు దిగిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 6న రాజౌరీ సెక్టార్‌లో పాకిస్తాన్ దళాలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడంతో భారత జవాను ఒకరు ప్రాణాలు కోల్పోగా మరో జవాను తీవ్రంగా గాయపడ్డాడు. అదేరోజు కుప్వారా సెక్టార్‌లో పాక్ మూకలు మరో సైనికుడిని పొట్టనబెట్టుకున్నాయి. డిసెంబర్ 21న కుప్వారా జిల్లాలోని కెరన్ సెక్టార్‌లో పాక్ రేంజర్ల కాల్పుల్లో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోయారు.

దక్షిణ నియోజ కవర్గ వైస్సార్ సీపీ పార్టీ ఆఫీసులో నూతన సంవత్సర వేడు కలు పి.రాము ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా సమన్వ యకర్త డాక్టర్‌పైడి రమణమూర్తి కేక్‌కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ కార్పొరేటర్ నానాజీతో పాటు పలువురు మహిళలు,యువకులనుపార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు -న్యూస్‌లీడర్, విశాఖపట్నం



4న కవులనోట 'పాట' ప్రకృతిసాగు 'బాట'

భూతాపం తగ్గించాలి
సేంద్రియ వ్యవసాయం అమలు చేయాలి
జట్టు స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పారునాయుడు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: రసాయనక ఎరువుల వాడకంతో వ్యవసాయం చేయడంవలన జరుగుతున్న భూతాపాన్ని తగ్గించేందుకు ప్రతిఒక్కరూ సహకరించా లని జట్టు స్వచ్ఛందసంస్థ చైర్మన్ పారునాయుడు తెలిపారు. బుదవారం స్థానిక హొటల్లో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రైతే వెన్ను ముక అని అలాంటి రైతు వెన్నుబీప విరిగిపోయి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. భూతాపాన్ని తగ్గించకపోతే రాబోయే అరవైసంవత్సరాలలో భూమి మొత్తం సముద్రంలో కలిసిపోతుందన్నారు. సేంద్రియ ఎరువులతో వ్యవసాయం పై అవగాహన కోసం ఈనెల 4వతేదీన కవులనోట 'పాట' ప్రకృతిసాగు 'బాట' కార్యమ్రన్ని జట్టు ట్రస్టు ఆద్వర్యంలో ఆంధ్రాయూనివర్సిటీ అంభేద్కర్ అసెంబ్లీ హాలులో నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమానికి గద్దర్, వంగపండు ప్రసాద్,జయరాజ్, గోరేటి వెంకన్న, భూపాలరెడ్డి వంటి ప్రముఖులు హాజరవుతున్నారన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న వెయ్యిమంది రైతులు పాల్గొంటారన్నారు. అదేప్రాంగణంలో ఎరువుల బాగోతం పుస్తకావిష్కరణ,నృత్యనాటిక ప్రద౯ర్శన,ఇంకా 60ఏళ్లు వ్యాససంపుటి ఆవిష్కరణ కార్యక్రమాలుంటాయన్నారు. వంగపండుప్రసాద్, నాగబోయిన నాగేశ్వర్రావు ఈకార్యక్రమంలో పాల్గొని, పోస్టర్ ఆవిష్కరణ చేసినవారిలో వున్నారు.

వినతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

31,32 వార్డుల్లో 6వ విడత జన్మభూమిలో
ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరవ విడత జన్మభూమి కార్యక్రమం లో స్థానిక ప్రజలనుంచి వచ్చిన వినతుల్లో సమస్యలు తక్షణమే పరిష్కరించే విదంగా అధికారులు పనిచేయాలని ఉత్తరనియోజకవర్గం ఎంఎల్ఏ విష్ణుకుమార్ రాజు తెలిపారు. బుదవారం అక్కయ్యపాలెం షాదిఖానాలో ఏర్పాటుచేసిన 31,32 వార్డుల ఆరోవిడత తొలిరోజు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి వస్తున్న వినతులు తీసుకున్నారు. ప్రభుత్వం చేసడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. డివిజన్ నోడల్ అధికారి నర్సింహరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ, ఐటిడిఎస్ స్టాళ్ళను ప్రధర్శనకు వుంచారు.



ఈకార్యక్రమంలో ఏడీసీ జీవీవీఎస్ మూర్తి, జోనల్ కమీషనర్ రమణమూర్తి, వివిదశాఖల ఉద్యోగులు,ప్రజలు పాల్గొన్నారు.

నేటి నుంచి జర్నలిస్టుల క్రీడా సంబరాలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ – సి.యం.ఆర్. గ్రూప్ సంయుక్తంగా గురువారం నుంచి వారంరోజుల పాటు జర్నలిస్టుల క్రీడా సంబరాలను నిర్వహించనున్నట్లు వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, సోడిశెట్టి దుర్గారావులు తెలిపారు. విశాఖ స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ సహకారంతో క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నట్లు వీరు చెప్పారు. ఇందుకు సంబంధించిన టోర్నీ లోగోను బుధవారం ఉదయం డాబాగార్డెన్స్ వి.జె.ఎఫ్. ప్రెస్‌క్లబ్‌లో పాలకవర్గసభ్యులంతా కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గురువారం ఉదయం 9 గంటలకు పోర్టు స్టేడియంలో జర్నలిస్టుల క్రీడా సంబరాలు ప్రారంభమవుతాయన్నారు. తొలుత ఇండోర్ గేమ్స్, తదుపరి క్రికెట్ పోటీలు నిర్వహిస్తామన్నారు. టోర్నీ ఛైర్మన్ సోడిశెట్టి దుర్గారావు మాట్లాడుతూ క్రికెట్‌కు సంబంధించి ఇప్పటి వరకు 12 జట్లు తమ పేర్లను నమోదు చేసుకున్నాయన్నారు. గురువారం ఉదయం అథ్లెటిక్స్, మధ్యాహ్నం నుంచి చదరంగం, కెరమ్స్, సెటిల్ తదితర పోటీలు నిర్వహిస్తామన్నారు. టోర్నీలో పాల్గొనే జర్నలిస్టులంతా ఇప్పటికే తమ వివరాలు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. కావున జర్నలిస్టులంతా హాజరై టోర్నీని జయప్రదం చేయాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో వి.జె.ఎఫ్. ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్, టి. నానాజీ, విశాఖ స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు ఉమా శంకరబాబు, భాస్కర్, ఎ.ఎన్.ఆర్, వి.జె.ఎఫ్ జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గసభ్యులు ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, సనపల మాధవరావు, గిరిబాబు, గయాజ్, వరలక్ష్మి తదితరులు



3నుంచి జూడో జాతీయ పోటీలు

అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వెంకట్ నామిశెట్టి

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ప్రపంచప్రఖ్యాతిగాంచిన క్రీడలలో రెండో స్థానంలో వున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన జూడో క్రీడ జాతీయపోటీలు ఈ నెల 3నుంచి 7వరకు వరకూ విశాఖ స్వర్ణభారతి స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఏపీజూడో అసోసియేషన్ జనరల్‌సెక్రటరీ,జాతీయజూడో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ వెంకట్ నామిశెట్టి తెలిపారు. బుదవారం స్వర్ణభారతి స్టేడియంలో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ జూడో అసోసియేషన్‌లో ఏపీ స్పోర్ట్స్ అథారటీ సహకారంతో జాతీయస్థాయి పోటీలు నిర్వహిస్తున్నా మన్నారు. 29 రాష్ట్రాలు, 11 డిపార్టుమెంటులకు చెందిన 1050 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు.మొత్తం 45 టీంలు పాల్గొంటున్నాయని ఒక్కొక్క టీంలో ఏడుగురు సభ్యులుంటారని తెలిపారు. మొదటిరోజు రిజిస్ట్రేషన్లు, క్రీడాకారుల నమోదు వంటి కార్యక్రమం, 4,5 తేదీలలో వ్యక్తిగత పోటీలు, ఆరవతేదీన గ్రూపుల మద్య పోటీలు వుంటాయన్నా రు.ప్రారంభోత్సవానికి స్థానిక మంత్రి గంటా శ్రీనివాసరావు, చివరిరోజు ముగింపు కార్యక్రమానికి జూడో జాతీయ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాప్‌సింగ్ బాజ్వా, కార్యధర్శి మన్మోహనసింగ్ జశ్వాల్, ఏషియన్ గేమ్స్ అధారటీ జనరల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్ హాజరవుతున్నారన్నారు. ఈపోటీలలో గెలుపొందిన అభ్యర్ధులను త్వరలో జరగబోయే టోక్యోఅంతర్జాతీయక్రడల పోటీలు, గోవాలో జరగబోయే జాతీయస్థాయిపోటీలు, ఏషియన్ గేమ్స్ పోటీలలో పాల్గొనేందుకు అవకాశం దక్కుతుందన్నారు. గెలుపొందినవారికి సర్టిఫికెట్లు, మెమోంటోలు,ట్రోఫీలు అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో అర్జునఅవార్డు గ్రహీత, జూడో అంతర్జాతీయ క్రీడాకారిణి, భారతీయజూడో తొలిమహిళ పూనమ్ చోప్రా, ఏపీ చీఫ్‌కోచ్ డిఎంఎం శేషగిరి,ఏపీజూడో సిఈఓ కెఎన్ బాబు,టెక్నికల్ చైర్మన్ సిహెచ్ శ్యామల్‌రాజ్ పాల్గొన్నారు.

ముగిసిన పోలీసు శిక్షణ తరగతులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ ప్రత్యే క రక్షణ దళం డైరెక్ట్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ ఆదేశాలతో ఏపీఎస్పీఎఫ్ డీఐజీ బివి.రామిరెడ్డి సూచనలతో విశాఖపట్నంలో సబ్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్ అభ్యర్ధులకు ఉచిత శిక్షణ తరగ తులు నెలరోజులు పాటు నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా100 మీటర్లు, 1600 మీ టర్లు, లాంగ్‌జంప్, ప్రాధమిక పరీక్షల కోసం తరగతులు నిర్వహించారు. ఈ తరగతులు ఏ యూ ఇంజినీరింగ్ గ్రౌండ్, దూర విద్యకేంద్రం నందు ఏర్పాటుచేశారు. ఈ శిక్షణలో 200 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో ఏయూ దూరవిద్య కేంద్ర డైరెక్టర్ ప్రొఫెసర్ బి మోహిని పాల్గొ న్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ఉత్తర నియోజకవర్గం పరిధిలోని పలువురు లబ్దిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే, బీజేపీ శాసనసభపక్షనేత పెనుమత్స విష్ణుకుమార్‌రాజు నివాసంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అర్హులైన 120 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇళ్లు ఇవ్వాలన్నదే తన లక్ష్యమని, ఇందు కోసం అవసరమైన కృషిచేస్తున్నట్టు తెలిపారు. ప్రజా సహకారంతో మున్ముందు మ రింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిలో నివాస ముంటున్న పేదలకు క్రమబ ద్ధీకరిస్తూ కోట్లాదిరూపాయలు విలువచేసే ప్రభుత్వ స్థలాల్లో వారికిపట్టాలు ఇవ్వడం శుభపరిణామమన్నారు.తమ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. అన్నివర్గాల ప్రజలకు ప్రభుత్వ ఫలాలు చేరువయ్యేలా కృషిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ, టీడీపీ నాయకులు, నియోజకవర్గ ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కార్మికులకు న్యాయం చేయాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జగ్గునాయుడు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: రైల్వేలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం కనీసవేతనాలు అమలుచెయ్యాలని ఈస్ట్‌కోస్ట్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్ల యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎం జగ్గునాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రైల్వేస్టేషన్ నుంచి డీఆర్ఎం ఆఫీసు వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేతో ఒప్పందం కుదుర్చుకుని పనులు చేయిస్తానన్న రాంపా ఎయిర్ కాస్ సంస్థ కాంట్రాక్టు కార్మి కులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంద న్నారు. పిఎఫ్ జీతాలనుంచి మిగులు చేస్తున్నప్పటికీ ఖాతాల్లో జమ కావడం లేదన్నారు. పిఎఫ్ నెంబర్లు, ఇఎస్ఐ కార్డులు తక్షణమే ఇవ్వాలన్నారు. కార్మికులు కోరుతున్న న్యాయమై న కోర్కెలను తక్షణమే పరిష్కరించక పోతే ఉద్యమబాట పట్టాల్సి వస్తుంద న్నారు. ఈకార్యక్రమంలో ప్రధానకా ర్యదర్శి ఎన్ సింహాచలం అధికసంఖ్య లో కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

భీమ్ నగర్‌లో సేవా శిబిరం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖ ప్రభుత్వ మహిళాకళాశాల జాతీయ సేవాపథకం ఎన్ఎస్ఎస్ -రెండవ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో అల్లిపురం, భీమ్‌నగర్ వార్డుల్లో ఏడు రోజులపాటు సేవా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సేవా శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శోభారాణి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్, 28వవార్డు ప్రెసిడెంట్ బాపుఆనంద్, 27వవార్డు ప్రెసిడెంట్ ఆర్ నారాయణరావు పాల్గొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ శోభారాణి మాట్లాడుతూ సేవాదృక్పధంతో మెలగాలని, సమాజానికి సేవ చేయాలని, నిత్యం మనకు తారాసపడే వ్యక్తులనుంచి ఎంతో కొంత నేర్చుకోవాలన్నారు. రవికుమార్ మాట్లాడుతూ విద్యార్ధినులు మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ -రెండవవిభాగం కన్వీనర్లు ఎస్వీఎస్ ప్రసాద్, డాక్టర్‌కె గీతాంజలి, పివిరమణరెడ్డి, ఎన్ శారద, ఆర్ మంజుల, తదితరులు పాల్గొన్నారు.

9న కాపు కళ్యాణమండపానికి గంటా శంకుస్థాపన

విశాఖపట్నం : గోపాలపట్నం శ్రీకృష్ణదేవరాయ కాపు, తెలగ, బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9న కాపు కళ్యాణమండపంనకు శంకుస్థాపన చేయనున్నారు. 66, 67, 68 వార్డులకు సంబంధించి గోపాలపట్నం, పద్మనాభనగర్‌లో ఈ కళ్యాణమండపం ఏర్పాటుచేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఆహ్వానపత్రికను సంఘం ప్రతినిధులు బుధవారం ఉదయం రాష్ట్ర మానవవనరులభివృద్ధి శాఖామంత్రి గంటా శ్రీనివాసరావును కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ అందరికీ ఉపయోగపడే విధంగా ఈ కళ్యాణ మండపం ఏర్పాటుచేసుకోవడం అభినందనీయమన్నారు. ఇది ఇలావుండగా ప్రభుత్వ విప్ గణబాబు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించనుండగా గౌరవ అతిథులుగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పంచకర్ల రమేష్‌బాబులు హాజరుకానున్నారు. కావున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శ్రీకృష్ణదేవరాయ కెటిబి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు కోరారు. మంత్రి గంటాను కలిసిన వారిలో సంఘం నేతలు కంపర సత్తిబాబు, మెడిది రాజశేఖర్, నాగరాజు తదితరులు వున్నారు.



మంత్రి గంటాను సత్కరిస్తున్న సంఘం నేతలు

ఎమ్మెల్యే గణబాబుకు ఘన సన్మానం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

మల్కాపురం,న్యూస్‌లీడర్ 48వ వార్డు ప్రియదర్శిని స్లమ్ లెవెల్ ఫెడరేషన్ డ్వాక్రా మహిళల అధ్వర్యంలో ప్రకాష్ నగర్ లో ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే గణబాబుకు ఘన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఎఫ్ లీడర్లు నొల్లు వరలక్ష్మి, రజియాభేగం, స్థానిక తెదేపా నాయకులు పెంటకోట అప్పలనాయిడు, కేవీ జిలానీ, గాధంబోయిన జయశంకర్, ఉరుకూటి డేవిడ్, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

మోడీది విభజించి పాలించే ధోరణి : కలిశెట్టి



శ్రీకాకుళం,న్యూస్‌లీడర్ ఎన్నో ఆశలతో, ఎంతో నమ్మకంతో భారత ప్రదానిగా బాధ్యతలు చేప ట్టిన మోదీ అన్ని వర్గాల వారిని తీవ్రంగా నిరాశ పరచారని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి కమిటీ సభ్యులు కలిశెట్టి అప్ప లనాయుడు విమర్శించారు. అన్ని రాష్ట్రా లనూ సమాన దృష్టితో చూడాల్సిన మోదీ తన నియంతృత్వ పోకడల్ని వ్యతిరేకించిన వారిపై సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని చెప్పారు. మోడీ సీఎంగా వున్నప్పటి నుంచి రెచ్చగొట్టే చర్యలు అలవాటే అని స్పష్టం చేశారు. ఎక్కడో గుజరాత్‌లో జరిగిన అభివృద్ధి ప్రకటనల్ని ఇతర రాష్ట్రాల్లోచ్చిన విష యాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు తాజాగా అదే పని మోడీ కొత్త మిత్రు డు కేసీఆర్ కూడా తెలంగాణలో జరిగిన అభివృద్ధి అంటూ ఏపీ పత్రికల్లో ఇవ్వ దం చూస్తుంటే మొత్తం రాజకీయ వ్యవహారం అంతా కేంద్రం డైరెక్షన్ లోనే జరుగుతున్నట్లు అర్ధం అయ్యిందని కలిశెట్టి విశ్లేషించారు.


గిరిజనులకు ఉచిత రేషన్ పంపిణీ



గిరిజనులకు నిత్యావసరాలు అందిస్తున్న సంస్థ సభ్యులు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : మహా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖ ఏజెన్సీ అనంతగిరి మండలం కటికి గ్రామంలోని గిరిజన కుటుంబాలకు నెల రేషన్ ను ఉచితంగా అందజేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలుపుతూ పేద గిరిజన కుటుంబాలకు ఈ కానుకలను ట్రస్ట్ సభ్యులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కటికి గ్రామ సర్పంచ్ జి .శాంతి మాట్లాడుతూ మహా ట్రస్ట్ ఆశయాలను అభినందించారు. గ్రామంలో ముప్పై రెండు కుటుంబాలకు నెల రేషన్ అంద చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామంలో చదువుకుంటున్న విద్యార్థులకు సరైన సదుపాయాలు లేవని, కొంతమంది చదువుదామని ప్రయత్నిస్తున్న ఫీజులు చెల్లించే స్థోమత లేక మధ్యలోనే చదువు ఆపేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మహా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రభాకర్ మాట్లాడుతూ తమ ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ప్రతిభ గల విద్యార్థులకు తప్పక సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు స్వర్ణ, నాని, కుమార్, పద్మ తదితరులు పాల్గొన్నారు

సీఆర్‌పీఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ఇటీవల విజయనగరం జిల్లా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం నూతన కార్యవర్గ ఎన్నిక 14మంది సభ్యులతో రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం ప్రకటించారు, వీరిలో,జిల్లాకి చెందిన న్యాయ వాది,సామాజిక వేత్త,విద్యావేత్త,ఉపాధ్యాయుడు,మానవ హక్కుల నేతలు,ప్రభుత్వ ఉద్యోగులతో పాటు మహిళా,ఎస్.సి. ఎస్.టి. బి.సి.సంఘ నేతలతో కూదిన నేతలతో కూడిన నూతన కమిటీకి జిల్లా అధ్యక్షునిగా (ఎస్.అచ్చిరెడ్డి ,మహిళా కొ-కన్వీనర్‌గా టి.దీప్తి,ప్రధాన కార్యదర్శిగా ఇ.మహేశ్,కార్యదర్శిగా ఎస్.స్వామితో పాటు మరో 10మందితో ఫోరం ఏర్పడింది,అలాగే జిల్లాలో అన్ని,గ్రామ,మండల స్థాయి కమిటీల ఏర్పా టుకు జిల్లా అధ్యక్షుని నేతృత్వంలో రంగం సిధం చేస్థున్నట్టు సీతా రాం చెప్పారు.

ఎస్సీసెల్ అధ్యక్షునికి అభినందనలు



కొల్లి దేముడును అభినందిస్తున్న తిప్పల నాగిరెడ్డి

గాజువాక, న్యూస్‌లీడర్: గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా నూతనంగా నియమితులైన కొల్లి దేముడ్ని ఆపార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయ కర్త తిప్పల నాగిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నూతన ఎస్సీసెల్ అధ్యక్షుడు కొల్లి దేముడు మాట్లాడుతూ తన సేవలకు గుర్తింపుగా పార్టీ పదవిని ఇచ్చినందుకు పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ తనపై పెట్టిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానన్నారు. గాజువాక నియోజక వర్గంలోని ఎస్సీలను ఏకతాటిపైకి తెచ్చి పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మాల సత్యారావు, రోజారాణి, పల్లా పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే ఉపాధికి బాట

గాజువాక, న్యూస్‌లీడర్ విద్యార్థి దశనుంచే ఉపాధికి బాటలు వేసేందుకు ఉక్కునగరంలోని చైతన్యపాఠశాల దేశంలోనే తొలిసారిగా శ్రీకారం చుడుతుందని ఆపాఠశాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కంభం మేఘన తెలిపారు. కూర్మన్నపాలెంలోని ఒక హొటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె గ్రేటర్ ఆంధ్ర స్కూల్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఫర్ కిడ్స్ సమ్మెట్-2కె 19 వివరాలను తెలిపారు. తమ పాఠశాల 24వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే ఉత్కర్ష్ ప్రత్యేక కార్యక్రమంలో ఈ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్టు ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, ఇన్నోవేషన్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్ట్‌ను చేపడుతున్నట్టు చెప్పారు. ఈ నెల6నుంచి ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్ర మాన వవనరుల మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభిస్తారన్నారు. తొలిరోజు విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ ప్రాజెక్ట్‌పై అవగాహన కల్పించేందుకు టీవిల ద్వారా లైవ్ ప్రొగ్రాం నిర్వహించనున్నట్టు చెప్పారు. 15వందల పాఠశాలలు రాష్ట్రం నలుమూలల నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొంటాయన్నారు. ఇందుకు చైతన్య పబ్లిక్ స్కూల్, సృష్టి వరల్డ్‌స్కూల్ ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. తమ స్కూల్లో ఇప్పటికే కేర్ ఎన్ గ్రో అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆమె చెప్పారు. అలాగే అర్గానిక్ ఫార్మింగ్, కిచెన్ నిర్వాహణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్టు ఆమె వివరించారు.విలేకరుల సమావేశంలో చైతన్య పబ్లిక్ స్కూల్ డైరక్టర్ పి సుశీల రాణి, ప్రిన్సిపాల్ ఇఎన్‌వీఎస్ఎల్ చంద్రిక పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మేఘన

హై కోర్టు విభజనం

జనవరి 1 విషయానికొస్తే, ఇదొక చారిత్రక ఘట్టం. ఉమ్మడి హైకోర్టు నేటితో రెండుగా విడిపోయింది. ఇప్పటిదాకా ఉమ్మడి హైకోర్టుగా సేవలందించిన హైద్రాబాద్ హైకోర్టు, తెలంగాణ హైకోర్టుగా మారింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, స్వరాష్ట్రానికి తరలివెళ్ళింది. అయితే, ఇంకా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో శాశ్వత హైకోర్టు నిర్మితం కాలేదు. తాత్కాలిక భవనం 'సివిల్ కోర్టు' నిర్మాణం కూడా అందుబాటులోకి రాలేదు. తాత్కా లిక హైకోర్టుకు వెళ్ళేముందు, ఓ ఇరవై రోజులపాటు ఇంకో తాత్కాలిక భవనంలో హైకోర్టు కార్యకలాపాలు జరుగుతాయి.తెలంగాణలో ముందుగా హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో గవర్నర్ నరసింహన్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం, ఆంధ్రప్రదేశ్‌కి వెళ్ళిన గవర్నర్ నరసింహన్, అక్కడా హైకోర్టు చీఫ్ జసస్టిస్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇరురాష్ట్రాల చీఫ్ జస్టిస్‌లతోపాటు, జస్టిస్‌లు కూడా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఆరు దశాబ్దాలకు పైగా ఉమ్మడి హైకోర్టు సేవలు అందించింది. నిన్నటితో ఉమ్మడి హైకోర్టుకి చివరిరోజు కావడంతో.. ఇరు రాష్ట్రాలకు చెందిన న్యాయాధికారులు ఉమ్మడి హైకోర్టు ప్రాంగణంలో భావోద్వేగానికి గురయ్యారు.ఇదిలావుంటే, జనవరి 20 తర్వాత అయినా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, తాత్కాలిక భవనం అయిన సిటీ సివిల్ కోర్టులో సేవలు ప్రారంభిస్తుందా.? లేదా.? అన్నదానిపై స్పష్టతలేదు. నిజానికి, డిసెంబర్ 15 నాటికే ఈ భవనం అందుబాటులోకి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకి తెలిపింది. దాంతో, సుప్రీంకోర్టు.. ఉమ్మడి హైకోర్టు విభజనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం విదితమే.మరోపక్క, ఆకస్మిక విభజనతో ఇబ్బందులు ఎదురవుతున్నాయంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినా, ఆ పిటిషన్‌పై సత్వర విచారణకు సుప్రీం సుముఖత వ్యక్తం చేయలేదు. రేపు ఆ పిటిషన్ చర్చకు వచ్చే అవకాశం వున్నా, ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సిబ్బంది అమరావతికి తరలివెళ్ళిన దరిమిలా.. ఆ పిటిషన్ విచారణపై పెద్దగా ఎవరికీ ఆసక్తిలేని పరిస్థితి. ఇప్పుడు చర్చంతా.. హైకోర్టు విభజనతో ఎవరికి లాభం.. ఎవరికి నష్టమన్నది జోరుగా సాగుతోంది. విభజనతో తమకే లాభమని.. ఇందులో మరో వాదనకు అవకాశం లేదని టీఆర్ఎస్ నేతలు.. కేసీఆర్ అండ్ కో చెబుతున్నా.. కొన్ని వర్గాలు మాత్రం అందుకు భిన్నంగా రియాక్ట్ అవుతున్నాయి. వేర్వేరు హైకోర్టు కారణంగా తెలంగాణకు ఒరిగే ప్రయోజనం ఉండదన్న విమర్శ చేస్తున్నా.. అలాంటిదేమీ లేదు.. మాకుండే లెక్కలు మాకున్నాయని గులాబీ నేతలు చెబుతున్నారు.ఇదిలా ఉంటే.. హైకోర్టు విభజన కారణంగా మొదట్లో తమకు కష్టాలు ఎక్కువే అయినా... దూరదృష్టితో చూస్తే.. తెలంగాణ కంటే ఏపీకే ఎక్కువ ప్రయోజనమన్న మాట వినిపిస్తోంది. హైకోర్టు విభజన కారణంగా కేసీఆర్ సర్కారుకు కలిగే లాభాన్ని పక్కన పెడితే.. హైదరాబాద్కు అంతో ఇంతో నష్టం వాటిల్లుతుందని చెబుతారు. అదెలానంటే.. ఉమ్మడి హైకోర్టులో ప్రస్తుతం 3.4 లక్షల కేసులు పెండింగ్లో ఉన్నాయి. వాటిల్లో 70 శాతం వరకూ ఏపీకి చెందిన కేసులే. అంటే.. లక్షలాది కేసుల విషయమై నిత్యం హైదరాబాద్ రావాల్సి ఉండేది. పాత కేసులు మాత్రమే కాదు.. కొత్త కేసుల విషయమై లాయర్లు.. మిగిలిన వారితో మాట్లాడటానికి హైదరాబాద్ రావాల్సిన అవసరం ఇకపై ఏపీ ప్రజలకు ఉండదు.

ఆర్యులంటే ఎవరు.. ఎక్కడ నుంచి వచ్చారు..?

భారతీయులు ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? గత కొన్నేళ్లుగా ఈ ప్రశ్నలపై చర్చ తీవ్రతరమైంది. ఆర్యులుగా పిలిచే ప్రజలే భారత నాగరికతకు మూల మని హిందూ మితవాదులు చెబుతున్నారు. గుర్రాలపై తిరిగే, పశువులను పోషించే యోధులు, పశువుల పెంపకందార్లతో కూడిన సంచార జాతే ఆర్యులు. ప్రాచీన హిందూ గ్రంథాలైన వేదాలను ఆర్యులే రాశా రని హిందూ మితవాదులు నమ్ముతారు. ఆర్యులు భార త్‌లోనే పుట్టారని, తర్వాత ఆసియా, ఐరోపాలోని చాలా ప్రాంతాలకు విస్తరించారని వారు వాదిస్తారు. నేటికీ యూరోపియన్లు, భారతీయులు మాట్లాడే ఇండో-యూరోపియన్ భాషల కుటుంబం ఏర్పాటుకు వారు దోహదపడ్డారని చెబుతారు. ఆర్యులదే సర్వోన్నత జాతి అని, యూరప్‌ను జయించింది ఆర్యులేనని 19వ శతాబ్దానికి చెందిన చాలా మంది మానవ సామాజిక పరిశోధకు లు, అడాల్ఫ్ హిట్లర్ లాంటి నాయకులు భావించేవారు. ఈ జాతి మూలాలు నోర్డిక్ జాతిలో ఉన్నాయని హిట్లర్ అనుకొనేవారు. భారతీయులు విభిన్నమైన మూలాలు, చరిత్రల నుంచి సుస్థిరమైన నాగరికతను నిర్మించుకు న్నారు. ఇండో-యూరోపియన్ భాషలను మాట్లాడిన, తమను తాము ఆర్యులుగా పిలుచుకొన్న ప్రజలను 'ఆర్యులు'గా పరిశోధకులు వ్యవహరిస్తారు. భారత్‌లో అంతకుముందున్న నాగరికత పతనమైన తర్వాత ఈ దేశానికి వచ్చిన చాలా వలస సమూహాల్లో ఆర్యులది ఒకటై ఉండొచ్చని భారతీయ మేధావులు చాలా మంది చెబుతారు. ఆ పతనమైన నాగరికతే సింధు లోయ (హరప్పా) నాగరికత. ఈజిప్షియన్, మెసపొటేమియన్ నాగరికతలు విలసిల్లిన కాలానికి కొంచెం అటూ ఇటు గా నేటి వాయవ్య భారత్, పాకిస్తాన్‌లలో సింధూ లో య నాగరికత ఫరిడవిల్లింది. హిందూ మితవాదులు మాత్రం సింధూ లోయ నాగరికత కూడా ఆర్యుల నాగ రికతేనని భావిస్తారు. దీనినే వైదిక నాగరికతగా కూడా వ్యవహరిస్తారు. సింధూ లోయ నాగరికత తర్వాత ఆర్యుల నాగరికత ఏర్పడిందనేవారికి, సింధూ లోయ నాగరికత కూడా ఆర్యుల నాగరికతేనని వాదించేవారికి మధ్య కొన్నేళ్లుగా విభేదాలు తీవ్రతరమవుతున్నాయి. ముఖ్యంగా 2014లో హిందూ జాతీయవాద పార్టీ 'భారతీయ జనతా పార్టీ'



అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రెండు గ్రూపుల మధ్య విభేదాలు ఎక్కువయ్యాయి. సుదీర్ఘ కాలంగా ఉన్న ఈ వివాదంలోకి, పోల్చిచూస్తే కొత్త అంశమైన 'పాపులేషన్ జెనెటిక్స్' ప్రవేశించింది. పూర్వం మనుషులు ఎక్కడి నుంచి ఎక్కడకు వలస వెళ్లారో నిర్ధరించేందుకు పురాతన డీఎన్‌ఏపై ఇది ఆధారపడుతుంది. పురాతన డీఎన్‌ఏపై ఆధారపడే పరిశోధనల్లో వెల్లడైన ఫలితాలు కొన్నేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా సంచలనాలు సృష్టిస్తున్నాయి. అప్పటివరకున్న చరిత్రలను తిరగరాస్తున్నాయి. భారత్‌కు సంబంధించి ఎంతో ఆసక్తికరమైన అంశాలను ఈ పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన జన్యుశాస్త్ర పరిశోధకుడు డేవిడ్ రీచ్ నేత ృత్వంలోని ఒక బ ృందం 2018 మార్చిలో ఒక అధ్యయనం ఫలితాలను ప్రచురించింది. ఇందులో ప్రపంచం నలు మూలలకు చెందిన 92 మంది స్కాలర్లు వివిధ అంశాలపై రాశారు. జన్యుశాస్త్రం, చరిత్ర, పురావస్తు శాస్త్రం (ఆర్కియాలజీ), మానవ పరిణామ శాస్త్రం(ఆంత్రోపాలజీ) లాంటి రంగాల్లో లబ్ధ ప్రతిష్టులు వీరిలో ఉన్నా రు. గత 10 వేల సంవత్సరాల్లో భారత్‌లోకి ప్రధా నంగా రెండు వలసలు జరిగాయని ఈ అధ్యయనం చెబుతోంది. మొదటి వలస నైరుతి ఇరాన్‌లోని జాగ్రోస్ ప్రాంతంలో మొదలైంది. మేకలను మనుషులు మచ్చిక చేసుకొన్నారనేందుకు ప్రపంచంలోనే తొలి ఆధారం జాగ్రోస్ ప్రాంతంలోనే లభించింది. ఈ వలసలో జాగ్రోస్ నుంచి వ్యవసాయదారులు భారత్‌కు వచ్చారు. వీరు పశు పోషకులు అయ్యుండొచ్చు. బిఫోర్ కామన్ ఎరా(బీసీఈ) 7000, బీసీఈ 3000 సంవత్సరాల మధ్య ఈ వలస జరిగి ఉండొచ్చు. జాగ్రోస్ ప్రాంతం నుంచి వచ్చినవారు ఉపఖండంలో అప్పటికే నివసిస్తున్న తొలి భారతీయుల్లో (ఫస్ట్ ఇండియన్స్‌లో) కలిసిపో యారు. వీరిద్దరూ కలిసి సింధూ లోయ నాగరికతను సృష్టించారు. ఈ తొలి భారతీయులు ఎవరంటే- సుమారు 65 వేల సంవత్సరాల క్రితం వచ్చిన ఆఫ్రికా (ఔట్ ఆఫ్ ఆఫ్రికా-వోవోఏ) వలసదారుల వారసులు. 2000 బీసీఈ తర్వాతి శతాబ్దాల్లో మరో వలసదారుల సమూహం వచ్చింది. అలా వచ్చినవారే ఆర్యులు. యురేషియన్ స్టెప్పీ ప్రాంతం అంటే బహుశా నేటి కజ కిస్థాన్ ప్రాంతం నుంచి వీరు వలస వచ్చి ఉండొచ్చు. ప్రారంభ దశలో ఉన్న సంస్కృత భాషను వీళ్లు తమతో పాటు భారత్‌కు తీసుకొని వచ్చి ఉండొచ్చు. గుర్రాలను మచ్చిక చేసుకోవడం, వాటిని వాడుకోవడంలో వీరికి ప్రావీణ్యం ఉండి ఉండొచ్చు. బలి ఇవ్వడం లాంటి సాంస్కృతిక సంప్రదాయాలను వీరు పాటించారు. తొలి దశ హైందవ/వైదిక సంస్కృతికి ఇవే మూలమయ్యాయి. (భారత్‌కు ఈ వలస జరగడానికి వెయ్యేళ్ల ముందు స్టెప్పీ ప్రాంతం నుంచి ఐరోపాకు కూడా ప్రజ లు వలస వెళ్లారు. అప్పటికే అక్కడున్న వ్యవసాయ దారులతో కలిసిపోవడం లేదా వారి స్థానంలోకి వీరు రావడం జరిగింది. అలా కొత్త సంస్కృతులు ఏర్ప డ్డాయి. కొత్త ఇండో-యూరోపియన్ భాషలు వ్యాప్తి చెందాయి.) వైదిక విద్యతోనే మన పిల్లలు బాగా ఎదుగుతారని, మానసిక క్రమశిక్షణ ఉన్న దేశభక్తులుగా తయారవుతారని మానవ వనరుల అభివ ృద్ధిశాఖ సహా య మంత్రి సత్యపాల్ సింగ్ అన్నట్లు ఇటీవల మీడియాలో వచ్చింది. వేర్వే రు జన సమూహాలను కలిపి చూసే భావన కూడా హిందూ జాతీయవా దులకు నచ్చదు. ఎందుకంటే వారు 'జాతి స్వచ్ఛత'కు ప్రాధాన్యం ఇస్తారు. ఆర్యులు వేరే ప్రాంతం నుంచి భారత్‌కు వలస వచ్చారనే సిద్ధాం తంతో వీరికి మరో చిక్కు కూడా ఉంది. తర్వాతి కాలంలో భారత్‌కు వచ్చిన మొఘలులు, ఇతర ముస్లిం రాజులనూ, ఆర్యు లనూ ఇద్దరినీ ఈ సిద్ధాంతంతో ఒకే గాటన కట్టినట్టు అవుతుంది. సింధూ లోయ (హరప్పా) నాగరికత పేరు ను సరస్వతీ నదీ నాగరికతగా మార్చాలని హరియా ణాలోని బీజేపీ ప్రభుత్వం డిమాండ్ చేసింది.

నాలుగు వేదాల్లో మొట్టమొదటిదైన వేదంలో సరస్వతి ప్రధాన నది అయినందున, సింధూ లోయ నాగరికత పేరును సరస్వతీ నాగరికతగా మారిస్తే, ఈ నాగరికతకు, ఆర్యు లకు మధ్య సంబంధం ఉన్నట్లు బలంగా చెప్పొచ్చన్నది ఈ డిమాండ్ వెనకున్న ఉద్దేశం. ఇలాంటి చర్చలకు కొత్త అధ్యయనం ముగింపు పలుకుతుంది. అందువల్లే ఇది హిందూ మితవాదులకు దిగ్భ్రాంతి కలిగించింది. అధ్యయన సహరచయిత ప్రొఫెసర్ రీచ్‌పై పాలక బీజేపీ ఎంపీ, హార్వర్డ్ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ సుబ్రమణ్యన్ స్వామి ట్విటర్‌లో విరుచుకుపడ్డారు. అధ్యయనాన్ని అబద్ధాల పుట్టగా కొట్టిపారేశారు. ఈ అధ్యయనంలో ఉత్తేజపరిచే, ఆశావహమైన సందేశం ఒకటుంది. అదేంటంటే- భారతీయులు విభిన్నమైన మూలాలు, చరిత్రల నుంచి సుస్థిరమైన నాగరికతను నిర్మించుకున్నారు. భారత నాగరికత అత్యుత్తమ దశల్లో కనిపించిన గొప్ప లక్షణం ఏమిటంటే అందరినీ కలుపుకొనే తత్వం, ఎవరినీ వేరుచేసి చూడని తత్వం. భారత జన్యు నిర్మాణంలోనే భిన్నత్వంలో ఏకత్వం ప్రధానాంశంగా ఉంది.

జీవనపాఠం

రామాయణ, భారత, భాగవతాలు జాతి సంపదలు. యావత్ జాతికి దిశానిర్దేశం చేసే మార్గదర్శకాలు. మనిషి ఏ రకంగా జీవించాలి, ఏ రకంగా జీవించకూడదో, జీవితాన్ని ఏ రకంగా మలచుకోవాలో, జీవితంలో ఎలా మసలుకోవాలో, జీవితాలను ఏ రకంగా తీర్చిదిద్దుకోవాలో అనే విషయాల్ని విపులంగా సోదాహరణంగా వివరిస్తాయి. జాతిని జాగృతపరుస్తాయి. ప్రతి ఘటనలోను, సంఘటనలోను పాత్రలోను సన్నివేశంలోను ఉత్కృష్టమైన విలువల్ని మనకు వెలువరిస్తాయి. విశదీకరిస్తాయి. మార్గదర్శనం చేస్తాయి. మనకి తెలిసిందే నిజం, మనం చూస్తున్నది, మనం అనుభవిస్తున్నదే సత్యం అనే అభిప్రాయంతో మనం ఉంటాం. ఆ భ్రాంతిలోనే అందరూ ఉండాలని ఇతరులతో వాదనకి దిగుతాం, వాదులాడుతాం.కొత్తగా పెళ్ళైన ఓ జంట హనీమూన్‌కని రైల్వే స్టేషన్‌కి వచ్చేరు. ప్లాట్‌ఫాం వచ్చీపోయే వాళ్ళతో కిటకిటలాడుతోంది. ఆ రద్దీలోను అనువైన ఓ ప్రదేశాన్ని ఎంచుకుని అక్కడ కూర్చున్నారు ఆ జంట. అచ్చట్లు ముచ్చట్లతో.. ఆటలతో, పాటలతో ఆనందంతో తేలిపోతున్నారు. వాళ్లిద్దరికీ పదడుగుల దూరంలో ఓ సిమెంట్ బెంచీమీద ఓ పెద్దాయన కూచుని ఉన్నాడు. ఏ విషయం పట్టకుండా, పట్టించుకోకుండా, ఏదో పుస్తకాన్ని చదువుకుంటున్నాడు. ఆ పెద్దాయనని జంటలోని కుర్రాడు చూచేడు. చాలా సమయం ఆయన్ని అలా గమనించేడు, గమనిస్తున్నాడు. ఆ కుర్రాడికి ఆయనమీద చిరాకేసింది. చిర్రెత్తింది. ఆ పెద్దాయన దగ్గరికి వెళ్లి "ఏవండీ! ఇందాకట్నుంచి చూస్తున్నాను, ప్రక్కన ఏమి అవుతుందోననే ధ్యాస లేకుండా ఆ పుస్తకం చదవడంలోనే మునిగిపోయేరు. మీ చుట్టూ వున్న లోకం వేగంగా పరుగులు తీస్తున్నా మీకేం పట్టడంలేదు. ఆ త్రేతాయుగంలో ఎప్పుడో, అసలు జరిగిందో లేదో ఎవరికీ తెలుసండీ? ఆ పుక్కిటి పురాణం రామాయణం చదువుకుంటూ కాలాన్ని వృధా చేసుకుంటున్నారు. మీకిది భావ్యమేనా?" అని పెద్దాయనని కుర్రాడు అడిగేడు. పుస్తకం చదువుకుంటున్న పెద్దాయన ఒక్కసారి తలెత్తి కుర్రాడ్ని చూసి చిరునవ్వు నవ్వి మళ్లీ పుస్తకంలోకి జారిపోయేడు. మరో అరగంట గడిచింది. ఆ కుర్రాడు పెద్దాయన దగ్గరకు వెళ్లి "అయ్యా! నేను ఇందాక అలా చెప్పిన తర్వాత కూడా మీరు ఏమీ పట్టనట్టు మీ చాదస్తంలోనే మీరున్నారు. ఆ పుస్తకం చదవటంలోనే మీరు మునిగిపోయేరు" వ్యంగ్య ధోరణిలో పెద్దాయనను ఎత్తిపొడిచాడు. పెద్దాయన పుస్తకంమీంచి తన దృష్టిని ఒక్కసారి మరల్చి తలెత్తి ఆ కుర్రాడిని ఒక్క చూపు చూసేరు. చిరునవ్వు నవ్వి పుస్తకం చదువుకోవడం కొనసాగించేరు. ఆ కుర్రాడు అలా వ్యంగ్యంగా చాలాసార్లు అడగటం, పెద్దాయన పుస్తకం అదేరకంగా చదువుకుంటూ ఉండటం.. అలా జరుగుతూనే వుంది. రావలసిన రైలు వచ్చింది. ఎక్కేవాళ్ళు దిగేవాళ్ళు తోపులాటలు, పెనుగులాటలు, కుదుపులతో ఎక్కగలిగిన వాళ్లు ఆ రైలు ఎక్కేరు. కొందరు ఆ తోపులాటలో ఫ్లాట్‌ఫాంమీదే ఉండిపోయేరు. ట్రైన్ కదలడం, వేగం పుంజుకోవడం క్షణాల్లో జరిగిపోయింది. కంపార్ట్‌మెంట్ కిటకిటలాడిపోతోంది. అంతలో.. ఏవండీ! నా వైఫ్ రద్దీలో రైలు ఎక్కలేకపో యిందండి. ఫ్లాట్‌ఫాంమీదే ఉండిపోయినట్టుంది. ట్రైన్‌లో లేదు. అసలే ఆమెకు ఈ ఊరు కొత్తండి" లబో దిబోమని ఏడుస్తున్నాడు హనీమూన్‌కి బయలుదేరిన జంటలోని కుర్రాడు పక్కనున్న ఆసామితో. ఆ ఆసామీ ఎవరో కాదు, ఫ్లాట్‌ఫాంమీద రామాయణం పుస్తకం చదువుకుంటూ ఈ కుర్రాడి చేత హేళన చేయబడ్డ పెద్దాయనే ఆ ఆసామి. కుర్రాడి గోలంతా పెద్దాయన విన్నారు. మొదటిసారిగా పెదవి విప్పేరు. "చూడు నాయనా! నువ్వు కూడా నాలా రామాయణం చదివి అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తే, నువ్వు ఈరోజు ఇలా ఏడవవలసిన దుస్థితి నీకు వచ్చి ఉండేది కాదు కదా" అన్నారు పెద్దాయన. ఏమీ అర్థంకాక తెల్లమొఖం వేసుకుని వింటున్నాడు కుర్రాడు. "అవును నాయనా! రామాయణంలో సీతా లక్ష్మణ సమేతుడై శ్రీరాముడు అయోధ్య వదలి అరణ్యానికి వెళ్తున్నపుడు, మధ్యలో నదిని దాటవలసి వస్తుంది.

దిన ఫలాలు

గురువారం -3-12-2018

మేషం: స్త్రీలకు బ్యాంకింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. ప్రభుత్వ సంస్థలలో పనులు మందకొడిగా సాగుతాయి. పనిభారం అధికమవుతుంది.

వృషభం: రాజకీయ నాయకులకు ప్రయాణాల్లో మెళకువ అవసరం. వైద్యులకు ఏకాగ్రత, మెళకువ అవసరం. ఆకస్మిక ఖర్చులు ఎదురు కావడంతో ఆందోళనకు గురివుతారు.

మిథునం: ఒక స్థిరాస్తిని అమర్చుకుంటారు. విద్యార్థినుల మొండితనం అనార్థాలకు దారితీస్తుంది. స్త్రీలు టి.వి కార్యక్రమాలు, కళాత్మక పోటీల్లో రాణిస్తారు.

కర్కాటకం: అనుభవం లేని విషయాలకు దూరంగా ఉండడం క్షేమదాయకం. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ధనవ్యయం విషయంలో మెళకువ వహించండి.

సింహం: ట్రాన్స్‌పోర్ట్, ట్రావెలింగ్ రంగాల వారికి పురోభివృద్ధి. హామీలు, మధ్యవర్తిత్వాల వలన ఇబ్బందులెదుర్కుంటారు. ఇతరులతో అతిగా మాట్లాడద్దు.

కన్య: పొగాకు, ప్రత్తి రంగాలలో వారికి కలిసి వచ్చేకాలం. గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు మందకొడిగా సాగుతాయి. రవాణా రంగాలలోని వారికి ఏకాగ్రత అవసరం.

తుల: శత్రువులు మిత్రులుగా మారి మీకు సహాయాన్ని అందిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల నుండి విమర్శలు తప్పవు. విదేశీ వస్తువులపై ఆసక్తి పెరుగుతుంది.

వృశ్చికం: కంప్యూటర్ రంగాల వారికి చికాకులు తప్పవు. ప్రింటింగ్ రంగాల వారికి సదవకాశాలు లభిస్తాయి. ఉపాధ్యాయులకు ఒక వార్త ఎంతో ఆందోళన కలిగిస్తుంది.

ధనస్సు: రావలసిన ధనం చేతికందటంతో మీలో పలు ఆలోచనలు చోటుచేసుకుంటాయి. రవాణా రంగాల వారికి ప్రయాణీకులతో చికాకులు తప్పవు. అస్వస్థతకు గురవుతారు.

మకరం: శ్రీవారు, శ్రీమతి ప్రయాణాలు, సంభాషణలు అనుకూలిస్తాయి. ఆహార, వ్యవహారాలు, ఆరోగ్యంలో తగు జాగ్రత్తలు అవసరం. పనుల్లో ఏకాగ్రత చాలా అవసరం.

కుంభం: రాజకీయ నాయకులకు అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. మీ అతిథి మర్యాదలు ఎదుటివారిని సంతృప్తిపరుస్తాయి. గౌరవ ప్రతిష్టకు భంగం కలుగకుండా చూసుకోవాలి.

మీనం: స్త్రీలతో అతిగా సంభాషించడం వలన అపార్థాలకు గురికావలసి వస్తుంది. బ్యాంకు వ్యవహారాల్లో మెళకువ అవసరం. ప్రయాణాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు.

పేదపిల్లల భవిష్యత్తు కోసం..



ఇరవై మూడేండ్ల మహిళ.. లక్షలు సంపాదించే ఉద్యోగాన్ని వదులుకుంది. ఎందుకో తెలుసా? పెండ్లి చేసుకోవడానికి కాదు. తనకు పుట్టే పిల్లలకు సేవ చేయాలని అంతకన్నా కాదు. పేదపిల్లలకి సాయపడాలని. వాళ్ల కోసం స్వచ్ఛంద సంస్థను మొదలుపెట్టాలని. ఇంతకీ ఎవరామె?

సోనాల్ కపూర్ తన తల్లితో కలిసి ఓ హోటల్‌కి వెళ్లింది. అక్కడ ఒక చిన్న అమ్మాయి టీ సర్వ్ చేయడం గమనించింది. ఆ అమ్మాయి మొహంలో పేదరికం, కష్టం వంటివన్నీ కనిపించాయి. పిల్లలను పట్టించుకో కుండా తల్లిదండ్రులు ఎలా ఉంటారని సోనాల్ తన తల్లిని అడిగింది. పేదరికం వల్ల కడుపునింపుకో వడానికి కొన్ని పనులు చేస్తుంటారు. అవి చెడ్డవైనా మంచివైనా సరే తప్పదు కాబట్టి చేస్తుంటారు అని చెప్పింది సోనాల్ తల్లి. అక్కడి నుంచి ఆఫీస్‌కు బయలుదేరింది సోనాల్. మనసులో అవే ఆలోచనలు. పేదవాళ్లకు ఏమైనా సాయం చేయాలను కున్నది. పేదపిల్లలకి సాయపడాలను కున్నది. సోనాల్ క్యాలిక్యులస్, సైన్స్, ఆల్జీబ్రా మీద అధ్యయనం కూడా చేసింది. సేవ చేయడం కోసం ఉద్యోగానికి రాజీనామా చేసింది. మంచి చేయాలనే నేపథ్యంతో ప్రోత్సాహన్ పేరుతో స్వచ్ఛంద సంస్థను ప్రారంభించింది. దీని ద్వారా 400 మంది పిల్లలను కాపా డగలిగింది.

వీరికి ఆనందంతో పాటు ఆర్ట్స్, డాన్స్, మ్యూజిక్, వ్యాయామం వంటివి నేర్పుతున్నది. పిల్లల బాగోగుల కోసం 20 మంది పంజాబీ మహిళల్ని ఆయాలుగా పెట్టింది.

కాలం గిర్రున తిరిగినది. 33 యేండ్లకి సోనాల్ వివాహం చేసుకున్నది. సోనాల్ భర్త తననే కాకుండా తన ఆశయాలనూ గౌరవిస్తాడు. ఈ దంపతులు పిల్లల్ని వద్దనుకుంటున్నారు. మాకు చాలామంది పిల్లలున్నారు, వారందరికీ మేమే తల్లిదండ్రులమని చెబుతున్నది సోనాల్.

చరిత్రలో ఈరోజు -జనవరి 3



1921 : ప్రముఖ భారతీయ సినిమా దర్శకుడు కథా రచయిత చేతన్ ఆనంద్ జననం.(మ. 1997)
1981 : ప్రముఖ భారతీయ సినిమా నేపథ్య గాయకుడు నరేష్ అయ్యర్ జననం.
1985: రవిశాస్త్రి ఒకే ఓవర్‌లో 6 సిక్సర్లు సాధించి ఈ ఘనత పొందిన తొలి భారతీయుడిగా రికార్డు సృష్టించాడు.
1999: ఐరోపా లోని 11 దేశాల్లో కార్పొరేట్లు, పెట్టుబ డుల మార్కెట్లలో యూరోను ప్రవేశపెట్టారు.
2013 : ప్రముఖ వాయులీన విద్వాంసుడు ఎం.యస్. గోపాలకృష్ణ మరణం (జ. 1931).
1831 : ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రీ ఫులే జననం. సావిత్రిబాయి ఫూలే (3 జనవరి 1831- 10 మార్చి 1897) భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని మరి యు రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ ఫులే భార్య. కులమత భేదాలకు అతీ తంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆమె ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యప డుతుందని నమ్మిన సావిత్రిబాయి భర్తతో 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠ శాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వా మ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామా జిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసారు. ఆమె మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3 న జన్మించింది. ఆమెది రైతుకుటుంబం.
సావిత్రి బాయి కుటుంబానికి తెలం గాణ ప్రాంతంతో బంధుత్వం ఉంది. వీరి బంధువులు నిజామాబాద్ జిల్లా లో బోధన్ నాందేడ్ కొండల్ వాడి ప్రాంతంలో , అదిలాబాద్ చుట్టుపక్కల ఉన్నరు. బోధన్ ప్రాంతపు మున్నూరుకా పులు వీరికి చుట్టాలు. సావిత్రి బాయి తన 9వ యేట 12 యేండ్ల జ్యోతీరావు ఫూలెను 1840లో వివాహ మాడారు. ఆ దంపతులకు స్వంత పిల్లలు లేరు. కానీ ఆ జంట యశ్వంతరావు (బ్రాహ్మణ వితంతువు కుమా రుడు) ను దత్తత తీసుకున్నారు. "జ్యోతీరావు ఫూలె" ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరా భ్యాసం చేసి విద్యా వంతురాలైంది.

మహాభారతం

అశ్వత్థామ చనిపోయాడు

అన్నీ అద్భుతంగా అను భవించిన వాడివి! అర్జునునితో యుద్ధం నీకే చెల్లు! వెళ్ళిరా" అన్నాడు మళ్ళీ. పాంచాల సేనలను ఎదుర్కొనేందుకు అటుగా తరలిపోయాడు ద్రోణుడు. గురుదేవులు అటు తరలి పోవడంతో తానిటు పాండవులను ఎదుర్కొనేందుకు ముందుకురికాడు దుర్యోధనుడు. అంతలో సూర్యోదయం అయింది. కళ్ళు మూసుకుని సూర్యుని ధ్యానించి, తర్వాత కళ్ళిప్పి అర్జుననితో ఇలా అన్నాడు శ్రీకృష్ణుడు."రెండు పాయలుగా ద్రోణ దుర్యోధనులు విడిపోయి యుద్ధానికి వస్తున్నారు. వారిని దక్షిణ దిశ నుండి నువ్వు ఎదుర్కొనడం సముచితంగా ఉంటుంది. రథాన్ని అటుగా పోనివ్వనా""నీ ఇష్టం బావా! అలాగే కానీయ్" అన్నాడు అర్జునుడు.

ద్రోణుని విరాట ద్రుపదులు, ద్రుపదుని మనుమలు ముగ్గురు, కేకయాధీశ్వరులు ఎదుర్కొన్నారు. వారిని అవలీలగా మట్టుబెట్టాడు ద్రోణుడు. విరాట ద్రుపదుల్ని సంహరించడంతో పాండవసేనలో భయోత్పాతం రేగింది. వారంతా అచేతనులయ్యారు. సైన్యాన్ని ఉత్తేజపరుస్తూ ఇలా పలికాడు దృష్టద్యుమ్నుడు."ద్రోణుని వదలనిక! అతని అంతు చూస్తాను"చతురంగ సేనలతో ద్రోణుని ఎదుర్కొన్నాడతను. తోడుగా అర్జునుడొచ్చాడక్కడికి. ఆ ఇద్దరితో ద్రోణుడు యుద్ధానికి సన్నద్ధమయ్యాడు. ఐంద్రము, వాయవ్యము, వారుణము మొదలుగాగల అస్త్రాలను అభిమంత్రించి అర్జునునిపై ప్రయోగించాడు ద్రోణుడు. వాటిని అవలీలగా ఎదుర్కొన్నాడు అర్జునుడు. నేల కూల్చేశాడు. అలాగే అర్జునుని బాణాలను కూడా ద్రోణుడు ఎదుర్కొన్నాడు. వాటి ఆచూకీ లేకుండా చేశాడు. బ్రహ్మాస్త్రం ప్రయోగించాడు ద్రోణుడు. ప్రతి ప్రయోగంతో దానిని ఆకాశంలోనే వెనకకు మరల్చాడు అర్జునుడు. ధర్మరాజు, భీముడు, నకుల సహదేవులు ద్రోణుని విజృంభణ గమనించి ఇలా తలపోశారు.రెచ్చిపోతున్న ద్రోణుని నిలువరించడం ఇక ఎవరి వల్లా కాదు. గురుదేవుడని ద్రోణుని అర్జునుడు ఉపేక్షిస్తున్నాడు. ఇక మనకెవరు దిక్కు? ద్రోణార్జునుల యుద్ధాన్ని చూడక తలలు పట్టుకున్న ధర్మరాజాదులను గమనించాడు కృష్ణుడు.అర్జుననితో ఇలా అన్నాడు. "ద్రోణుని నిర్జించడం మన వల్ల కాదు! ఆ మహా యోధుణ్ణి చంపాలంటే ఒకటే దిక్కు. ప్రియపుత్రుడు అశ్వత్థామ చనిపోయాడంటే అతను శస్త్రాస్త్రాలను వదిలేస్తాడు. తీవ్ర దుఃఖంతో అచేతనుడవు తాడు. అదే అవకాశంగా అతన్ని అప్పుడు వధించొచ్చు. అయితే అశ్వత్థామ చనిపోయాడన్న మాటను ద్రోణుని చెవిన వెయ్యాలి""ఛఛ! ఇదేం బాగా లేదు బావా! తప్పు! పాపం కూడా" అన్నాడు అర్జునుడు."ఎందుకయినా మంచిది! మీ అన్నదమ్ముల్ని సంప్రదిద్దాం. పద" అన్నాడు కృష్ణుడు. రథాన్ని ధర్మరాజాదుల దగ్గరిగా పోనిచ్చి వారికి విషయాన్ని వివరించాడు. భీమ నకుల సహదేవులు కృష్ణుడి ఆలోచన బాగు బాగన్నారు. ధర్మ రాజు ఆలోచనలో పడ్డాడు."ఏమంటావు ధర్మనందనా" అడిగాడు కృష్ణుడు."నీ ఇష్టం పరమాత్మా!

నువ్వు ఎలా చెబితే అలాగే" అన్నాడతను. ఆసరికే అశ్వత్థామ పేరు గల పట్టపుటేనుగుని భీమసేనుడు నేలపై కూల్చాడు. దాన్ని గుర్తు చేసుకున్నారంతా. ఏనుగుని అడ్డు పెట్టు కుని నాటకం ఆడదామనుకున్నారు. భీముడు దానికి తెర లేపాడు. పెద్ద గొంతుతో ద్రోణునికి వినిపించేలా ఇలా అరిచాడు."అశ్వత్థామ చనిపోయాడు"వేయి గొంతులుగా వినవచ్చిన ఆ మాటకి దుఃఖావేశంతో ద్రోణుడు నిలువెల్లా వణికిపోయాడు. నీరిగారిపోయాడు.




:కొత్త రేషన్ కార్డులు పంపిణీ

రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకే ఉద్యానవన వర్శిటీ


కోడూరు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: మండలంలోని శంకరం, రేబాక, కోడూరు గ్రామాలలో బుధవారం నిర్వహించిన ఆరవ విడత జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఎపాల్గొని మాట్లాడుతూ అన్ని గ్రామాలకు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి స్థాయి కరెంటు, వీధి దీపాల వెలుగులను అందించారన్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా 168 రూపాయలకే కరెంటు మీటర్‌ను ఇచ్చి కొత్త కనెక్షన్ ఇస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభు త్వానిదేనన్నారు. నియోజకవర్గంలో చిల్లర వ్యవసాయం ఎక్కువగా పండించేందుకు గాను ఉద్యానవన శాఖ యూని వర్శిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉద్యానవన శాఖకు వంద ఎకరాలు కేటాయించి 18కోట్ల రూపాయల నిధులతో నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. రైతులు ఆర్థికంగా మెరుగుపడేందుకే ఉద్యానవనశాఖకు అధిక ప్రాధాన్యనిచ్చారన్నారు. ఉద్యానవన శాఖ అధికారులు నిర్ల క్ష్యం వహిస్తే సహించమని, రైతులకు అందు బాటు లో ఉండటంలేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అధికారు లకు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఒంటరి మహిళా పింఛన్ పెట్టిన ఘనత కూడా చంద్రబాబుదేనని అన్నారు. రాష్ట్రంలో రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపడతున్నామన్నారు. రేషన్‌కార్డు లేనివారికి వారం రోజులలో మంజూరు చేసే విధంగా జన్మభూమి కార్యక్ర మంలో పెట్టుకుంటే సంక్రాంతికి ముందే కార్డు జారీ చేస్తామన్నారు. మండలంలో త్రాగునీరు సమస్య ఎదుర్కో కుండా 15, 20రోజులలో పూర్తి స్థాయిలు చర్యలు చేపడ తామన్నారు. అనంతరం కోడూరు జన్మభూమి కార్యక్రమం లో మర్రిపాలెం గ్రామానికి త్రాగునీరు ట్యాంక్ మధ్యలో ఆగిపోయిందని తెలియజేయగా రెవెన్యూవారికి మరో సైట్‌ను చూసి త్వరలోనే నిర్మాణం చేపట్టాలన్నారు. కోడూరు పంచాయతీలో సీసీరోడ్లు, డ్రైన్లు, ఇతర కార్యక్రమాలకు ఆరుకోట్ల రూపాయల నిధులను మంజూరు చేశామన్నారు. ఇంతవరకు పింఛన్లు, ఇతర పథకాలు పొందనివారికి ఫిర్యాదు కౌంటర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తులను పరిశీలించి, ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేసే విధానం ద్వారా సీఎం దేస్‌బోర్డుకు తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బుద్ద నాగజగదీశ్వరరావు, మలసాల రమణారావు, ఎంపీపీ వెంకట సావిత్రి, సర్పంచులు కరణం శ్యామల, అర్జా ప్రేమకుమార్, రేబాక టీడీపీ నాయకులు మార్టూరు వెంకటసాయి, కాపుశెట్టి వెంకటరావు, మంత్రి సన్యాసిరావు, ఎంపీటీసీ శానాపతి శ్రీనివాసరావు, మామిడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కోడూరు పంచాయతీ పరిధిలో మర్రిపాలెం హైస్కూలులో నూతనంగా నిర్మించిన రెండు తరగతులను స్కూలులో ప్రతిభ కనబరిచే విద్యార్థుల చేతులమీదుగా ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఏఎంఏఎల్ కళాశాలలో...

పట్టణంలోని ఏఎంఏఎల్ కళాశాలలో బుధవారం ఆరవ విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబు ప్రారంభించారు.

జన్మభూమిలో ఎమ్మెల్యే పీలా

దీని ప్రధాన ఉద్దేశాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బీఎం నాయుడు విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన నియమాల ప్రకారం ఈ నెల 11వ తేదీ వరకు విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి.హరిబాబు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ – 1 పీవో ఎ.వాసుదేవరావు, ఇంద్రానంద, గిరీష్, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో...

నిరుపేదల్లో అవసరమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేసింది జాతీయ స్థాయిలోనే ఒక తెలుగుదేశంపార్టీ ఒక్కటేనని ఎలమంచిలి శాసన సభ్యులు


పసుపు కుంకుమ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల

పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. బుధవారం రాష్ట్ర స్థాయిలో ప్రారంభమైన ఆరో విడత జన్మభూమి కార్యక్రమం మొదటి రోజు ఎలమంచిలి మండలంలో ఏటికొప్పాక, పీఎన్ ఆర్‌పేట, మున్సిపాలిటీలో కొత్తపాలెం గ్రామాలలో జన్మభూ మి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతి థిగా పాల్గొన్న ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ భారత దేశంలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క తెలుగుదేశం పార్టీ ఒక్కటేనని చేయగలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, ఎంపీపీ వెంకట పద్మావతి, వైస్ ఛైర్మన్ కె.సాంబ, మండలపార్టీ అధ్యక్షులు కాండ్రకోట చిరంజీవి, ఆత్మ ఛైర్మన్ కె.విజయబాబు, వైస్ ఎంపీపీ గొన్నాబత్తుల నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు గెంజి శ్రీనివాస్, మోహన్‌రావు నాగేశ్వరరావు, మళ్ల కొండరావు, కౌన్సిలర్లు బొద్దేడ చంద్రరావు, మళ్ల శైలజ, వై.గోపీ, శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి సందీప్, తహాశీల్దార్ అప్పలరాజు, మున్సిపల్ కమిషనర్ బి.ప్రసాద్‌రాజు, మున్సి పల్ అధికారులు, అంగన్వాడీ, విద్యుత్, వ్యవసాయశాఖ, రెవెన్యూ తదితర శాఖ అధికారులు హాజరయ్యారు.

బుచ్చెయ్యపేటలో...

ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కారించేందుకే ప్రభు త్వం జన్మభూమి మాఊరు పేరిట గ్రామసభలు నిర్వహిస్తుందని,దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చోడే కొండమ్మ సూచించారు. మండలంలోని మంగళాపురం, వడ్డాదిలలో అధికారులు బుదవారం గ్రామసభలు నిర్వహిం చారు. తహశీల్దార్ లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగిన వడ్డాది గ్రామసభలో పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ అన్ని వర్గాల కు ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందిస్తుందని గుర్తు చేశారు. వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు, డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ వియ్యపు అప్పారావు తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.అనంతరం నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను, చంద్రన్న ఉచిత సరుకులను పంపిణీ చేశారు. గ్రామ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.మంగళాపురం గ్రామసభలో ఎంపీడీఓ విజయలక్ష్మి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సుగర్స్ డైరెక్టర్ డి.అప్పలనాయుడు, మాజీ ఉప సర్పంచ్ సయ్యపురెడ్డి శ్రీనువాసరావు, ఈఓఆర్‌డీ మాదవీలత,ఎంఈఓ సత్యనారాయణ, వివిద శాఖల అధికారులు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

కశింకోటలో...

మండలంలోని జె.తుని, జె.భీమవరం


జె.తునిలో మాట్లాడుతున్న తహాశీల్దార్ జ్ఞానవేణి

గ్రామాలలో బుధవారం ఆరవ విడత జన్మ భూమి కార్యక్రమం నిర్వ హించారు. జె.తునిలో తహశీల్దార్ జ్ఞానవేణి పెండింగు సమస్యలు ఏమైనా ఉంటే అడిగి తెలుసుకున్నారు. ఇంకా గ్రామంలో ఎవరికైనా రేషన్‌కార్డులు, పింఛన్లు, హౌసింగ్ పథకాలు అర్హులైనవారు ఉంటే దర ఖాస్తులు పెట్టుకోవా లన్నారు. ఈ కార్యక్రమం లో ఎంఈవో మధుసూదన రావు, మాజీ జెడ్పీటీసీ పొన్నగంటి నూకరాజు, అగ్రికల్చర్ అధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరవాడలో...

మండలంలోని పెదముసిడివాడ, కన్నూరు గ్రామ పంచాయతీలలో ఆరవ విడత జన్మభూమి కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి టీడీపీ ప్రభుత్వం హయాంలోనే జరిగాయన్నారు. అనంతరం ఘన వ్యర్థాల నియంత్రణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జెడ్పీటీసీ పైలా జగన్నాథరావు, రాజకీయ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు తీర్చేందుకే జన్మభూమి


కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

మాడుగుల, న్యూస్‌లీడర్: మండలంలోని తాటిపర్తి, శంకరం గ్రామాలలో బుధవారం ఉదయం మండల ప్రత్యేక అధికారి కె.శైలజ, ఎంపీడీవో ఎస్.డేవిడ్ రాజు ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కె.శైలజ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఏర్పాటు చేసిందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా వెలుగు ఏపీఎం స్వామినాయుడు మాట్లా డుతూ చంద్రన్న పెళ్లి కానుక 45వేల రూపాయల చొప్పున ముగ్గురు వచ్చిందని, మరో ఇద్దరికి రావలసి ఉందన్నారు. చంద్రన్న భీమా సొమ్ము ఐదు లక్షల చొప్పున ముగ్గరికి, రెండు లక్షల చొప్పున ఇద్దరికి ప్రభుత్వం అందించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ పీవో జి.అనంతల క్ష్మి తాటిపర్తిలో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలు బరువుగా తక్కువగా ఉన్నారని గుర్తించి వారికి పౌష్టికాహారం అందించాలని, చిన్నారులు బరువు పెరిగే విధంగా అంగన్వాడీ కార్యకర్తలు శ్రద్ధవహిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ లెక్కల సత్యనారాయణ, ఇరిగేషన్ ఏఈ భార్గవ్ కుమార్, విద్యుత్‌శాఖ ఏఈ ప్రసాద్, ఆర్ఐ వెంకట అప్పారావు, పంచాయతీ కార్యదర్శి కె.సింహాచలం, వీఆర్వో బోరా అప్పలరాజు, ఎంఈవో బి.దేముడమ్మ, ఎంపీపీ ఓంద్రు గంగమ్మ కృష్ణ, కేజేపురం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన జన్మభూమి


మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి కృష్ణకుమారి

నాతవరం, న్యూస్‌లీడర్: నాతవరం మండలం జన్మ భూమి మా ఊరు కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. మొదటి రోజులో భాగంగా బుధవారం ఉదయం వల్సంపేట, ఎం.బెన్నవరం గ్రామాల్లో ఎంపిడిఒ, తహశీల్దార్ అధ్యక్షతన జరిగింది. వల్సంపేటలో జరిగిన కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి అయిన మండల ప్రత్యేకాధికారి వి.కృష్ణకుమారి హాజరై రాష్ట్ర పునర్విభజన చట్టంపై చర్చ అనే పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఎదుర్కొన్నసమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, ఎంపిడిఒ ఎల్.యాదగిరీశ్వరరావు, ఇతర శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పేదప్రజలకు వరం జన్మభూమి భరోసా పథకాలు


తిమ్మరాజుపేట జగ్గన్నపేట గ్రామంలో జన్మభూమి కార్యక్రమం

అచ్యుతాపురం మండల కేంద్రంలో తిమ మ్మరాజుపేట జగ్గన్నపేట జన్మభూమి కార్యక్రమం జరిగింది ఈ కార్యక్ర మంలో అధికారులు ప్రజా ప్రతినిధులు రెండు బృందాలుగా ఏర్పడి జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ జన్మభూమి లో మండల మొత్తం 467 కొత్త పింఛన్లు ప్రజలకు అందిస్తున్నట్టు ఎంపీపీ రాజాన రమేష్ కుమార్ తెలిపారు గ్రామాల్లో నిరుపేద ప్రజలు అర్హత కలిగి ఉన్న వారందరూ రేషన్ కార్డుల కొరకు 1100 కాల్ సెంటర్ కి ఫోన్ చేసి మీ ఆధార్ నెంబర్ చెప్పి రేషన్ కార్డు కొరకు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మిల్టన్ ఎంపీడీవో బలరాముడు ఎమ్మార్వో కృష్ణ మూర్తి మండల ఎంఈవో దేవరాయలు వెలుగు పి.డి పద్మ ఇఓఆర్డీ వాసుదేవరావు ఎఓ. రంగాచారి ఆర్ఐలు విజయలక్ష్మి సురేష్ రమణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన విశ్రాంత తహశీల్దార్


అప్పలనాయుడుని పార్టీలోకి ఆహ్వానిస్తున్న బొత్స

బుచ్చెయ్యపేట,న్యూస్‌లీడర్: మండలంలోని విజయరామరాజుపేట గ్రామానికి చెందిన విశ్రాంత తహశీల్దార్ పెంటకోట అప్పలనాయుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ స్వగృహంలో పార్టీ ఇన్‌చార్జ్ కరణం దర్మశ్రీ సమక్షంలో అప్పలనాయుడు పార్టీలో చేరారు. కండువా వేసి బొత్స సత్యనారాయణ అప్పలనాయుడును పార్టీలోకి ఆహ్వానించారు.జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం ప్రకటించిన నవరత్నాల పథకాలు తనను ఆకర్షించాయని అందుకే పార్టీలో చేరుతున్నట్లు విశ్రాంత తహశీల్దార్ తెలిపారు.అప్పలనాయుడుకి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని బొత్స ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కె.అచ్చింనాయుడు, సీడీసీ మాజీ చైర్మన్ కర్రి తమ్మునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక నాయకులనే గెలిపించుకుందాం

మన ప్రాంత ఉనికిని కాపాడుకుందాం


కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్థానిక నాయకులనే గెలిపించుకొని అనకాపల్లి ప్రాంత ఉనికి కాపాడుకుందామని విశాఖ జిల్లా పరిరక్షణ సమితి ప్రతినిధులు, దూలం గోపి, బుద్ద శ్రీనివాసరావు, ఎ.బాలకృష్ణ, కొణతాల జనార్ధన్‌లు పిలుపునిచ్చారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అనకాపల్లి సిరులసీమ అని అనేక మంది నాయకులచే అభివృద్ధి పథంలో దూసుకువెళ్లిన ప్రాంతంగా రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. రాజకీయ చైతన్యం కలిగిన ఈ ప్రాంతం గత దశాబ్దకాలంగా వసల నాయకుల తాకిడితో ఉనికి కోల్పోతుందన్నారు. కోడుగంటి గోవిందరావు, భీశెట్టి అప్పారావు, దొండా కన్నబాబు, వీవీ రమణ, పీవీ రమణ, మిస్సుల సూర్య నారాయణ, పెతకంశెట్టి అప్పలనర్సింహం, దాడి వీరభద్రరావు, కొణతాల రామకృష్ణ వంటి నాయకులు ఇక్కడ నుంచి చట్టసభలకు ఎన్నికై ఈ ప్రాంత ఆత్మగౌరవాన్ని చాటిచెప్పారన్నారు. అటువంటి ఈ ప్రాంతం నుంచి ఎక్కడెక్కడ నుంచో వచ్చిన ఎరువు నాయకుల వలన ఏ విధంగానూ అభివృద్ధి జరగలేదన్నారు. ఒక పుడు రాష్ట్ర రాజకీయ చరిత్రను శాసించిన అనకాపల్లి ఇప్పుడు అనా మకుల అడ్డాగా మారిం దన్నారు. ఎవరు ప్రజ లకు నిత్యం అందు బాటులో ఉంటారు అనే అంశం నుంచి ఎవరు ఓటుకు ఎక్కువ డబ్బులు ఇస్తారు అనే విధంగా జనం మారే విధంగా ఈ వలస నాయకులు భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. దీంతో మా సమస్య పరిష్కరించండని మొరపెట్టుకున్నా పట్టించుకొనే నాధుడే లేకుండా పోయారన్నారు. ఈసారి ఇక్కడ గెలిచిన వలస నాయకుడు మరలా ఎక్కడ పోటీ చేస్తాడో చేయడో తెలియని పరిస్థితుల్లో స్థానిక సమస్యలను పట్టించుకోకుండా ఇక్కడున్న వనరులను దోచుకోవడానికే ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికైన ఈ ప్రాంత ప్రజలు స్పందించి ఏ సమయంలో ఆపద వచ్చిన తాము ఉన్నామనే నాయకులను ఎన్నుకోవాలని, ఈ ఉద్యమంలో అందరూ భాగస్వాములమై మన ప్రాంతం దోపిడీకి గురికాకుండా మనమే అభివృద్ధి చేసుకొనేవిధంగా కదిలి రావాలని కోరారు. సమావేశంలో బొద్దేడ అప్పారావు, కనిశెట్టి సురేష్‌బాబు, మళ్ల శ్రీను, బొట్టా చిన్నియాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే దీనికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.


24వ వార్డు టీడీపీ అధ్యక్షుడు గొడి నర్సింహాచారి ఆధ్వర్యంలో వార్డు కమిటీ సభ్యులు నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమారుని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

చలి నుంచి రక్షిద్ధాం


దుప్పట్లు పంపిణీ చేస్తున్న హెల్ఫింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు

మాడుగుల, న్యూస్‌లీడర్: ఏ ఆసరాలేనివారిని ఆదుకోవడానికి హెల్ఫింగ్ హ్యాండ్స్ స్వచ్చంద సంస్థ ముందుకు వచ్చింది. కొత్త సంవత్సరంలో మానవత్వానికి స్వాగతం పలుకుతూ ఎముకులు కొరికే చలిలో ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి దుప్పట్లు ఇద్దాం చలి నుంచి రక్షిద్దాం అనే సంకల్పంతో కేజేపురం గ్రామానికి చెందిన హెల్ఫింగ్ హ్యాండ్స్ జిల్లా కార్యదర్శి పరిమి ధనుంజయ్, విజయవాడకు చెందిన రూపనాథ్, విశాఖపట్నంకు చెందిన కాయల రాజు, నాయుడు బాబు, ప్రసాద్, మధు, శరత్, విశాఖపట్నం పరిసర ప్రాంతాలలో చలిలో ఇబ్బందులు పడుతున్నవారిని గుర్తించి దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు.

అమర్‌నాధ్‌కు వైఎస్సార్ సీపీ నాయకుల శుభాకాంక్షలు



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: నూతన సంవత్సర వేడుకలలో భాగంగా వైఎస్సాఆర్ సీపీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాద్‌ను రింగురోడ్డులో పార్టీ కార్యాలయంలో పార్టీనాయకులు, కార్యకర్తలు, మహి ళలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు (జానీ) ఆధ్వర్యంలో ఏర్పాట చేసిన భారీ కేక్‌ను అమర్‌నాధ్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దంతులూరి దిలీప్‌కుమార్, మళ్ల బుల్లిబాబు, కొణతాల ముర ళీకృష్ణ, జాజుల రమేష్, పలకా రవి, మాజీ కౌన్సిలర్లు పొలమరశెట్టి ముర ళీ, విల్లూరి శివ సూర్యనారాయణ, పలకా వరలక్ష్మి, నారపిన్ని చంద్రశేఖర్, గొర్లి సూరిబాబు, భీశెట్టి జగన్, ఏవీ రత్నకుమారి, గైపూరి రాజు, ఆళ్ల నాగేశ్వరరావు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, కుండల రామకృష్ణ, బొద్దేడ శివ పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా గాయత్రీ హోమం



మాడుగుల, న్యూస్‌లీడర్: మండలంలోని ఎం.కోడూరు గ్రామంలో శ్రీమోదకొండమ్మ అమ్మవారి ప్రాంగణంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎం.కోడూరు గాయత్రీ హోమ కమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశాఖ గాయత్రీ పురోహితుల పీఠంకు చెందిన వేద పండితులు శ్రీవేంకటేశ్వరశర్మ, శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో 40మంది దంపతులకు గాయత్రీ హోమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాయత్రీ హోమం జరిగితే గ్రామంలో శుభ ఫలితాలు జరిగే అవకాశం ఉందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నైమిటారణ్య పీఠాధిపతులు స్వామిజీ బాల బ్రహ్మానంద సరస్వతి, స్వచ్చానంద సరస్వతి ప్రజ లను ఉద్దేశించి హిందూ సాంప్రదాయ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పాటు పడాలని, ఆధ్యాత్మిక కార్యక్రమాలపై ప్రతీ ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ కన్వీనర్లు తవ్వా సన్యాసయ్యశెట్టి, ఆడారి గంగాధర్, గంగుపాం నాగేశ్వరరావు, శరగడం సత్యనారాయణతో పాటు, ఎం.కోడూరు గ్రామానికి చెందిన గ్రామస్తులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామస్తులు తరలివచ్చారు.

మరుగుదొడ్ల వాడకంపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల అవగాహన



నర్సీపట్నం రూరల్, న్యూస్‌లీడర్: నర్సీపట్నం ఏబిఎం జూనియర్, డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్-1 ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నర్సీపట్నం మండలం సీతయ్యపాలెం, వేములపూడి శివారు గ్రామం బుచ్చన్నపాలెం గ్రామాల్లో ఓడిఎఫ్(బహిరంగ మలవిసర్జన నిర్మూలన)పై అవగాహన కల్పించారు. ప్రతీ ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. మరుగుదొడ్లను ప్రతీ ఒక్కరూ వినియోగించాలన్నారు. వినియోగించడం వలన కలిగే లాభాలను, బహిరంగ మలవిసర్జన వలన కలిగే అనారోగ్యాలను వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ సేవా శిబిరంను కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ ఎ.గిరిబాబు సందర్శించి వాలంటీర్లను అభినందిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్.రామకృష్ణ, పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

వర్సిటీ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వీసీ నాగేశ్వరరావు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ఏయూలో క్యాలెండర్‌ను వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు తన కార్యాలయంలో ఆవిష్క రించారు. అనంతరం వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాదరావు, రిజిస్ట్రార్ ఆ చార్య కె.నిరంజన్‌లకు క్యాలెంటర్‌ను అందించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య ఎం వి.ఆర్ రాజు, డీన్ ఆచార్య టి.వెంకటకృష్ణ, ఏయూ బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ జి.రవికుమార్, కార్యదర్శి ఇ.లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

సీఐటీయూ జోన్ కార్యదర్శి సింహాచలం



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ జోన్ నేతలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈనెల 8,9తేదీలలో రెండురోజుల పాటు తలపెట్టిన దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ మద్దిలపాలెం జోన్ కార్యదర్శి ఎ. సింహాచలం పలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పితాపురం కాలనీ ఆఫీస్‌లో గోడపత్రికను విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ జోన్‌లో వున్న తోపుడుబళ్లు, ఆటో కార్మికులపై అధికారుల వేదింపులు ఆపాలని, ముఠా కార్మికులకు సమగ్రచట్టం చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు,షాపుల్లో పనిచేసేకార్మికులకు, సెక్యూర్టీ గార్డులకు కనీసవేతం రూ.18వేలు ఇవ్వాలని, ఈఎస్‌ఐ, పీఎఫ్ వంటి చట్టాలను అమలు చేయాలని, అలాగే ఇండ్లలో పనిచేసే మహిళలకు రక్షణ కల్పించాలని, పెన్షన్ అమలుచేయాలని డిమాండ్లతో ఈ సమ్మె చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షులుఎన్.రమణ, కె.కుమారి, సహకార్యదర్శి శ్రీనివాస్, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

వస్త్ర, హస్తకళా వస్తువులకు అపూర్వ ఆదరణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానం వేదికగా నిర్వహిస్తున్న అఖిల భారత డ్వాక్రా బజార్‌కు సందర్శకుల తాకిడి పెరిగింది. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వస్తువులను కొనుగోలు చేయడానికి నగరవాసులు ఆసక్తి చూపుతున్నారు. గత కొన్ని రోజులుగా ప్రదర్శనకు సందర్శకుల తాకిడి గణనీయంగా పెరిగింది. స్వయం సహాయక బృందాల సభ్యులు తయారు చేసిన వస్త్ర, హస్తకళా వస్తువుల ఉత్పత్తుల విక్రయాలు అపూర్వ ఆదరణ పెరిగింది. నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరలకు లభించడంతో పాటు, వైవిధ్యత కలిగి ఉండటంలో పెద్దసంఖ్యలో నగరప్రజలు కొనుగోలు చేయడం జరుగుతోంది. స్వయం సహాయ బృందాల సభ్యులు తయారు చేసిన ఆహార, అలంకరణ, వస్త్ర, హస్తకళారూపాలను ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారు. మహిళా స్వావలంబనకు ప్రతీకగా సరస్ ఎగ్జిబిషన్ నిలుస్తోంది. రాష్ట్రంనుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి ఉత్పత్తులు ఇక్కడ కొలువు తీరాయి. మహిళల మనసులు దోచే వస్త్రాల నుంచి, అలంకరణ, గృహాలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు, పచ్చళ్లు ఇక్కడ అధికంగా విక్రయాలు జరుపుకుంటున్నాయి. కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు కళాకారులు నైపుణ్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. ఈ డ్వాక్రాబజార్ ఈ నెల 3వ తేదీతో ముగియనుంది

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు......

చిన్నారులతో కలసి గడపడానికి ప్రతీరోజు సాయంత్రం ప్రత్యేక వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇంటిల్లిపాది విచ్చేసి ఆనందంగా గడిపే వేదికగా ఇది నిలుస్తుంది. మంగళవారం సాయంత్రం మీనాక్షి సంగీత, నృత్య అకాడమి ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శన ఆకట్టుకున్నాయి. రమేష్ కుమార్ కరోకే ట్రాక్ షో అలరించింది నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. సాంస్కృతిక వేదికపై నిత్యం జరుగుతున్న కార్యక్రమాలను తిలకించడానికి పెద్దసంఖ్యలో నగర వాసులు విచ్చేస్తున్నారు.



డ్యాన్స్‌లు చేస్తున్న చిన్నారు



చేనేత వస్త్రా ప్రదర్శనలో సందర్శకులు

జన్మభూమిని అడ్డుకుంటాం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాతి పండుగ సందర్భంగా పేద ప్రజలకు ఉచిత బియ్యం ఇతర సరుకులు పంపిణీకి పథకం ప్రకటించింది. కాని దక్షణ నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు 8 డిపోలకు మాత్రమే సరుకులు ఇచ్చుట జరిగింది. మిగిలిన డిపోలకు సరులకు సరఫరా చేయుట జరగలేదు. దీని వలన దక్షిణ నియోజకవర్గ పరిధిలో ఉన్న చాలా మందికి అన్యాయం జరుగుతున్నది. దీనిని సిపిఎం పార్టీ జోన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని డిపోలకు ఉచిత బియ్యం పథకం విస్తరిస్తూ డిపోలకు బియ్యం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది. లేని పక్షంలో నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో ప్రజలందరిని ఐక్యం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం.

రైతుల సంక్షేమమే విశాఖ డెయిరీ ధ్యేయం

మెంటాడ,న్యూస్ లీడర్: రైతుల సంక్షేమమే విశాఖ డెయిరీ ధ్యేయమని ఆ సంస్థ పర్యవేక్షకులు దుర్గారావు అన్నారు. మండలంలోని కుంటినవలస గ్రామంలో విశాఖ పాలసేకరణ కేంద్రానికి పాడి రైతులకు సంక్రాంతి నగదు బదిలీ పంపిణీచేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దుర్గారావు మాట్లాడుతూ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న రైతుల పిల్లలకు ఉపకారవేతనాలు, విద్య,వైద్యంలో రాయితీ వంటి సౌకర్యాలు డెయిరీ కల్పిస్తుందన్నారు. అనంతరం 92 మంది రైతలకు 1,90,000 అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సూర్యనారాయణ, వేతన కార్యదర్శి పోల స్వాతి, పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.18వేలు అమలు చేయాలి


ఏపి ఆశావర్కర్స్ యూనియన్ డిమాండ్

పాచిపెంట,న్యూస్‌లీడర్: ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు, స్కీం వర్కర్లందరినీ ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని ఏపి ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు నాయకులు కలసి పాచిపెంట మెడికల్ ఆఫీసర్‌కు వినతినందించారు. ఈ సంధర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎన్.వై.నాయుడు మాట్లాడుతూ ఆశావర్కర్లు గత 12సంవత్సరాలుగా గ్రామ స్థాయిలో గర్భవతులు, బాలింతరు, పసిపిల్లల సంరక్షణతో పాటు ఆసుపత్రుల్లో కాన్పులు జరిగేలా చూడటం, కుటుంబ నియంత్రణ, న్యూట్రిషన్, వంటి పనులతో జనన, మరణాలు, మలేరియా, కుష్టు, ఫైలేరియా, వంటి రోగాలకు అందుబాటులో ఉంటూ నిరంరతం సేవలందిస్తున్నారని తెలిపారు. వీరందరికీ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలోఆశా వర్కర్లు పి.నాగ వేణి, నిర్మల, జి.రమణమ్మ, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

కురుపాం,న్యూస్ లీడర్: పదోతరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా చర్యలు చేపట్టాలని సహాయ గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతి పరీక్షల్లో సునాయాసంగా ఉత్తీర్ణత సాధించేందుకు ఇప్పటికే స్టడీ మెటీరియల్‌ను అందించినట్లు తెలిపారు.

ప్రారంభానికి నోచుకోని రక్షిత మంచినీటి పథకం



వృధాగా పడివున్న రక్షిత నీటి పథకం

డుంబ్రిగుడ. న్యూస్‌లీడర్ : మండలంలోని కించుమండ పంచాయతీ కంగారు మామిడి గ్రామం సమీపంలో సుమారు 1 9 లక్ష రూపాయల నిధులతో నిర్మించిన రక్షిత మంచినీటి పథకం ప్రారంభం కాకపో వడంతో ఈప్రాంతంగిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీని నిర్మాణం తుది దశకు చేరుకున్నా దీనిని నిర్మించిన కాంటాక్ట్ ర్ మంచి నీటి ని సరఫరా చేయడంలేదని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఈ విషయం లో అధికారులు గాని, కాంట్రాక్టులు పట్టించు కోకపోవడంతో ఈప్రాంతంలో ఉన్న గిరిజనులు తాగునీటి కి ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి అవసరమగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



మల్కాపురం జీవీఎంసి 49వ వార్డు అల్లూరి సీత రామరాజు కాలనీ రేషన్ దుకాణం ప్రారంభించారు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షుడు మజ్జి సోమేష్ సర్కిల్ 3 ఏఎస్ఓ రమణ .ఆర్ఐ మహేశ్ పాల్గొన్నారు – న్యూస్‌లీడర్ మల్కాపురం.

మార్గదర్శకాలకు అనుగుణంగా జన్మభూమి



జన్మభూమి కార్యక్రమ ప్రచార సామగ్రిని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

విజయనగరం,న్యూస్‌లీడర్: ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా జిల్లాలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ ఆదేశించారు. తన క్యాంపు కార్యాలయంలో జన్మభూమి కార్యక్రమ ప్రచార సామగ్రిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామాల్లోనూ ప్రచార చిత్రాలను అతికించాలని, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించాలని చెప్పారు. ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించాలని, టాంటాం, దండోరా ద్వారా విస్త ృత ప్రచారం చేయాలని సూచించారు. 2న ప్రారంభమై.. 11న వివిధ ఆస్తుల పంపిణీతో కార్యక్రమం ముగుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌరసంబంధాల శాఖ సహాయ సంచాలకులు డి.నాగార్జున, జిల్లా పౌరసంబంధాల అధికారి పి.గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు

10వ వార్డులో వైకాపా నేతల ఆత్మీయ కలయిక



సమావేశంలో మాట్లాడుతున్న వంశీ

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ :10వ వార్డు పరిధిలో గల కేఆర్‌ఎం కాలనీ వద్ద వార్డు కార్యకర్తల ఆత్మీయ కలయిక కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీనివాస్ వంశీకృష్ణ విచ్చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ అదనపు కార్యదర్శిగా నియమకమైన మొల్లి అప్పారావును ఆయన సన్మానించారు అనంతరం కార్యకర్తలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలిని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి వార్డు అధ్యక్షులు గణేష్ రెడ్డి వివిధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మొబైల్ యాప్ ప్రారంభించిన సీఎండీ హెచ్‌వైదొర

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : హెచ్‌టీ వినియోగదారుల సౌకర్యార్థం మొబైల్ యాప్‌ను ఏపీ ఈపీడీసీఎల్ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ హెచ్‌వైదొర ప్రారంభించారు. కార్పొరేట్ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా హెచ్‌టీ విద్యుత్ వినియోగదారుల కోసం ఈ యాప్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈస్టర్న్ పవర్ మొబైల్ యాప్ ఎల్‌టీ వినియోగదారులకు ఎంతో ఉపయోగకరంగా వుందని, హెచ్‌టీ విద్యుత్ వినియోగదారులకు సహాయకారిగా ఉండేందుకు యాప్‌ను సంస్థ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం రూపొందించిందన్నారు. ఈ యాప్‌ద్వారా స్మార్ట్‌బిల్స్, బిల్లుల చెల్లింపు, ఫిర్యాదులు నమోదు వాటి స్థితిగతుల వివరాలు తెలుసుకోవచ్చు. యాప్‌ను ఇన్‌స్టల్ చేసుకోవాలనుకునేవారు హెచ్‌టీ విద్యుత్ వినియోగదారుల సంబంధిత అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఏడీఈ) సహాయం పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్స్ బొడ్డు శేషుకుమార్, టివిఎస్ చంద్రశేఖర్, సిజిఎం(ఆపరేషన్స్) పివివి సత్యనారాయణ, జీఎం(ఐటీ) సి శ్రీనివాసమూర్తి, డిఈ బి అశోక్‌కుమార్, ఏడీఈలు విఏఎన్‌శ్రీనివాస్, డిఎన్ కిషోర్, ఎఈ టి బాల చంద్రమౌళి పాల్గొన్నారు.



యాప్ విడుదల చేస్తున్న హెచ్‌వై దొర

స్టేట్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



మాట్లాడుతున్న డాక్టర్ అర్జున్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : పి.ఎన్.ఆర్. మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ అఫిలియేటెడ్ టు షోటోకాన్ స్టైల్ జపనీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పుదుచ్చేరి రాష్ట్రంలో ఫిబ్రవరి 2 నుండి 4 వరకు జరగబోయే కరాటే పోటీలకు ఎ.పి.స్టేట్ కరాటే చాంపియన్‌షిప్, నేషనల్ సెలక్షన్స్‌ను ఎంపిక ప్రక్రియను రామాటాకీస్ సమీపంలో గల అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా కె.జి.హెచ్ సూపరింటెండెంట్ డా॥ అర్జున, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కళ్యాణరావు, రైల్వే బోర్డు సభ్యులు జి.ఎ.నారాయ ణరావు, శ్రీ సంపత్ విద్యానికేతన్ హై స్కూల్ కె.నగరపాలెం, భీమిలి డైరెక్టర్ జి.కోటేశ్వరరావు, సోషల్ వర్కర్ పొందూరి దుర్గారావు, నావల్ ఆఫీసర్, లెఫ్టినెంట్ కమాండర్ అమితి రస్తోగి, మైత్రి టీచర్ ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥ అర్జున మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యతోపాటు కరాటే నేర్చుకోవాలన్నారు. ముఖ్య అతిథి చేతులమీదుగా విజేతలకు మెడల్స్‌ను బహుకరించారు. సెన్సాయ్ జి.శివరామకృష్ణ మెమెంటోను బహుకరించారు. ఈ పోటీల్లో నగరానికి చెందిన ఎస్.ఎఫ్.ఎస్. సంపత్ విద్యానికేతన్, పోలాక్స్ తదితర పాఠశాలలనుంచి 120 మంది బాలబాలికలు పాల్గొన్నారు. బెల్ట్ గ్రేడింగ్ కూడా జరిగింది. 20 మందికి బెల్ట్ ప్రదానం చేశారు. ముఖ్య అతిథి ఎ.పి. స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ బైపా అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధే ధ్యేయం : భీశెట్టి



బీశెట్టి బాబ్జీకి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు, అభిమానులు

విజయనగరం, న్యూస్‌లీడర్ : విజయనగరంజిల్లా విద్య, ఆరోగ్యం, ఉపాధి, వ్యవసాయ రంగాల్లో వెనుకబడివుందని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యాల యంలో ఘనంగా వేడుకలు నిర్వహిస్తూ జిల్లా వాసులకు శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబుపై వత్తిడి తెచ్చి విజయనగరం జిల్లాకు ప్రభుత్వ వైద్యశాల సాధించే దుకు ప్రజలు, పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రైతులను సంక్షో భం నుంచి బయటకు తీసుకురావాలని వలసలు నిరోధించేందుకు ప్రభు త్వం తగిన చర్యలు తీసుకో వాలని కోరారు. ఈకార్యక్రమంలో భీశెట్టి అభిమానులు, పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాలనేతలు పాల్గొ న్నారు.

గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

శృంగవరపుకోట,న్యూస్ లీడర్ : విశాఖ ఏజెన్సీ నుంచి గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఎస్.కోట సీఐ బి.వెంకట్రావు విలేకరులకు వెల్లడించారు. సోమవారం సాయంత్రం విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం బొడ్డవర కూడలి వద్ద వాహనాలు చేస్తుండగా తూర్పు గోదా వరి జిల్లా శంఖవరం మండలం వేలంగి గ్రామానికి చెందిన సివేరి రాము అలియాస్ వెలుగుల వెంకటరమణ ద్విచక్ర వాహనంపై గంజాయి తీసుకెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అతడి నుంచి నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని విచారించారు. గతంలో అతనిపై విజయవాడ, భీమవరం, తాడేపల్లిగూడెం, బెంగళూరు, బిలాస్‌పూర్, ఖమ్మం తదితర ప్రాంతాల్లో గంజాయి రవాణా కేసులు నమోదైనట్లు గుర్తించారు.ఇతని వద్ద నాలుగు కిలోల గంజాయి, పల్సర్ వాహనం, చరవాణి స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం స్థానిక న్యాయస్థానంలో హాజరుపర్చగా 14 రోజుల రిమాండు విధించారని సీఐ తెలిపారు.

జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఎంపిడివో మీనాకుమారి

డుంబ్రిగుడ న్యూస్‌లీడర్: జనవరి 2 నుండి 12 వరకు జరిగే జన్మ భూమి మాఊరుకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపిడివో మీనాకుమారి కోరారు.మండలంలోఉన్నా18 పంచాయతీ లో ఈకార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేసామని తెలిపారు. ఈకార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరును గ్రామం స్థాయిలో పరిశీలించి వున్నామని పేర్కొన్నారు.

అన్నదాత సమస్యలపై గళం విప్పుతా

ప్రజా గాయకుడు దేవిశ్రీ

బొబ్బిలి, న్యూస్‌లీడర్: అన్నదాత సమస్యలపై గళం విప్పి సమస్యలను పాటల రూపంలో తీసుకువెళ్లనున్నట్లు ప్రజాగాయకుడు దేవిశ్రీ అన్నారు. స్థానిక ర.భ.శాఖ అతిథిగ ృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నదాత కష్టాలు అన్నీ ఇన్నీ కావన్నారు. వాటిని సాహిత్యం రూపంలో బయటకు తీసుకువెళ్లేందుకు అనేక పాటలు రాయనున్నట్లు చెప్పారు. ప్రతి ఏటా జనవరి 1వ తేదీన దళిత ఆత్మ గౌరవం దినం జరుపుకొంటారన్నారు. గ్రామాల్లో ఇంకా రెండు గ్లాసుల విధానం కొనసాగుతుందన్నారు. కొన్ని చోట్ల ఆలయాల్లో దళితులకు ప్రవేశం లేదన్నారు. దీనిపై వారిని చైతన్య పరుస్తూ అనేక గేయాలు పాడినట్లు చెప్పారు. దళితులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. సాహిత్యంతో ప్రజలను తట్టిలేపడమే తన లక్ష్యంగా చెప్పుకొచ్చారు. అంబేద్కర్ పోరాట సమితి అధ్యక్షులు సోరు సాంబయ్య, సావు మురళీతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

లక్కవరపుకోట, న్యూస్‌లీడర్ : అరకు రోడ్డులో రంగరాయపురం గ్రామం వద్ద జరిగిన బైకు ప్రమాదంలో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. బీహార్ రాష్ట్రానికి చెందిన యువకులు విశాఖలో నివాసం ఉంటున్నారు. వీరుతోటి మిత్రులతో కలసి ద్విచక్రవాహనాలపై అరకు వెళ్తున్నారు. ఈ సమయంలో యువకులు ఇద్దరు బైక్ ప్రమాదానికి గురై గాయాలపాలయ్యారు.

జనసేన నేతల న్యూఇయర్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న పసుపులేటి ఉషాకిరణ్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ జనసేన విశాఖ ఉత్తర నియోజక వర్గ నాయకురాలు .పసుపులేటి ఉషాకిరణ్ ఆఫీసులోనూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో వానపల్లి రంగా రావు .పోతూ మహేష్ .కాజా సత్యనా రాయణ. విఠల్,శివ ,ప్రసాద్,కృష్ణ, గాయత్రి, శ్రీదేవి, భవాని,గౌతవమ్‌దేవ్, జగదీష్,ప్రమీల .పాల్గొన్నారు .

చిరంజీవికి గజమాలతో అభినందనలు



చిరంజీవిని గజమాలతో సత్కరిస్తున్న మెగాపవర్ స్టార్ ఫ్యాన్స్ సభ్యులు

అచ్యుత్యాపురం,న్యూస్‌లీడర్ జనసేన పార్టీ విశాఖ జిల్లా సోషల్ జస్టిస్ కమిటీ సభ్యుడు , కట్టెంపూడి సతీష్ , అనకాపల్లి టౌన్ మెగా పవర్ స్టార్ ఫ్యాన్స్ అధ్యక్షులు కొండలరావు మంగళవారం సాయంత్రం హైదరాబాదులో మెగాస్టార్ చిరంజీవి నివాసముంటున్న ఇంటి వద్దకు చేరుకొని నూతన సంవత్సరం సందర్భంగా చిరంజీవికి గజమాలతో సత్కరించి స్వాగతం పలికి ప్రత్యేక శుభాకాంక్షలు సతీష్ కొండల రావు తెలిపారు విశాఖపట్నం జిల్లా అచ్యుతాపురం మండలం నుండి హైదరాబాద్ ప్రత్యేకంగా వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడంతో వారిని చిరంజీవి ప్రత్యేకంగా అభినందించారు .

కలెక్టర్‌కు ఆర్ఐ శుభాకాంక్షలు



ప్రవీణ్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఆర్ఐ రమణ

అచ్యుత్యాపురం,న్యూస్‌లీడర్ అచ్యుతాపురం రెవెన్యూ ఆఫీసర్ ఆర్ ఐ రమణ కలెక్టర్ ప్రవీణ్ కుమార్ కలిసి కొత్త సంవత్సరం సందర్భంగా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు శుభాకాంక్షలు తెలిపారు ఆర్ఐ రమణకు కలెక్టర్ ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ మండల పరిధిలో ప్రజలకు ఈ నూతన సంవత్సరంలో మండల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచి సేవలు అందించాలని ఆర్ఐ రమణకు ఆయన వివరించారు

ఎలగెలగా..!!

కొంచెమైనా సిగ్గుందా...



పవన్ తెలుగుదేశంతో కలిస్తే జగన్‌ను ఏమిటి బాధ? ఇదీ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు కృశ్చను. ఇంకేముంది. వివిధ మాధ్యామాల్లోని తెలుగదేశం అను'కుల' భజన మీడియా ఒళ్లు విరుచుకుంది. వార్తలు వండి వార్చింది. అక్కడికి ఏదో పవన్-దేశం కలిస్తే జగన్ కు భయం అన్నట్లుగా?నిజానికి ఇలా కృశ్చను చేయడానికి కాస్త సిగ్గు, మొహమాటం వుండాలి ఎలాంటి వారికైనా?2014లో కాంగ్రెస్ ను తల్లికాంగ్రెస్-వైకాపాను పిల్లకాంగ్రెస్ అంటూ సంబంధం అంటకట్టింది చంద్రబాబే. అప్పుడు ఎవరూ అడగలా? ఆ రెండూ ఒకటైతే మీకేమిటి? నొప్పి అని? 2018లో మళ్లీ భాజపాను తాను వదిలేసి, జగన్ తో రంకు అంటగడితే ఎవరూ అడగలా? మీకేంటీ బాధ అని?అదే విధంగా కేసిఆర్ తో ముడేస్తే, ఎవరూ కృశ్చను చేయలా? మీకేం సమస్య సార్? అని. ఎందుకంటే మన ఖర్మకు, ఈ తెలుగు రాష్ట్రాల్లో ఏ మాధ్యమం అయినా, మూడు వంతులు మీడియా చంద్రబాబుకు వంతపాడుతుంది తప్ప, ఎదురు ప్రశ్నించదు. పవన్ గురించి అనేముందు, మీరు ఎందుకు పూటకు ఒకరితో జగన్‌కు సంబంధాలు అంటకడుతున్నారు అని అడగదు. ఇప్పటికి లక్షా తొంభైసార్లు జగన్ తాను ఒంటరిపోరే చేస్తాను అని చెప్పినా, మళ్లీ మళ్లీ అడుగుతారు ఎందుకు? మెడలో బోర్డు వేసుకు తిరగాలా? అని నిలదీయదు. ప్రజల్ని గొర్రెలని భావించి, వాళ్లను తమ రాతలతో తమకు కావాల్సిన వారిని తమకు అనుకూలమైన పార్టీ దిశగా మళ్లించడమే కర్తవ్యంగా భావిస్తూ, విధి నిర్వహణ చేస్తుంటాయి.కానీ రాను జనాలకు కూడా అర్థం అవుతోంది. బాబు మాట తీరు ఏవిధంగా వుంటోందో? ఈ భజన మీడియా రాతలు ఏ విధంగా వుంటున్నాయో వాళ్లకు అవగతం చేసుకుంటున్నారు. అది వీళ్లకూ అర్థం అవుతోంది. కానీ ప్రయత్నం ఆపడంలేదు. అదే సమయంలో బాబుగారి ఆందోళనా ఆగడంలేదు.

దటీజ్ మాయా



కూటమి ప్రభుత్వాలు ఎంత ప్రమాదకరమో సామాన్యుడికి అర్థం అయ్యే మరో విషయం ఇది. కేవలం ముగ్గురు ఎమ్మెల్యేలను అడ్డం పెట్టు కుని ఏకంగా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను వణికించింది మాయవతి. తను చెప్పినట్టుగా ఆ ప్రభుత్వాలతో.. రెం డు రాష్ట్రాల్లో హిం సాత్మక చర్యలకు పాల్పడిన వారిపై కేసులను ఎత్తి వేయించగలిగింది. మధ్యప్రదేశ్‌లో బోటాబోటీ మెజారిటీ సాధించిన కాంగ్రెస్ పార్టీ.. మాయవతి మద్దతుతో ప్రభుత్వాన్ని నిలబెట్టుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మాయ కాంగ్రెస్ పార్టీకి ఒక అల్టిమేటం జారీ చేసింది. ఇటీవల దళిత సంఘాలు నిర్వహించిన భారత్ బంద్ సందర్భంగా చెలరే గిన హింసాకాండలపై నమోదైన కేసులన్నింటినీ తక్షణం రద్దు చేయాలని మాయవతి డిమాండ్ చేసిం ది. రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో దళిత ఉద్యకారులపై నమోదైన హింసాకాండ కేసులన్నింటినీ రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేసింది. ఒకవేళ ఆ పని చేయకపోతే.. మధ్యప్రదేశ్, రాజస్తాన్ లలో కాంగ్రెస్ పార్టీ కి మద్దతును ఉపసంహించుకుంటున్నట్టుగా ఆమె హెచ్చరిక జారీచే సింది.ఒకవేళ ఆమె ఆ పనిచేస్తే మధ్యప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలో పడిపోతుంది. అందుకే అక్కడి ప్రభుత్వం తక్షణం స్పందించింది. భారత్ బంద్ సందర్భంగా చెలరేగిన హింసపై నమోదైన కేసు లన్నింటినీ రద్దు చేస్తున్నట్టుగా ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

(ప్రత్యేక ప్రతినిధి)

వరల్డ్ రికార్డ్ విక్టరీ

షేక్ హసీనాది దిమ్మ తిరిగే విజయం

298 స్థానాల్లో 289లో గెలుపు

మన దేశానికి అనుకొని ఉండే బంగ్లాదేశ్ లో ఎన్నికలు జరిగాయి. ప్రధానమంత్రి పదవి కోసం జరి గిన ఎన్నికల్లో ఆ దేశ ప్రధానిగా వ్యవహరిస్తున్న 71 ఏళ్ల షేక్ హసీనా దిమ్మ తిరిగే విజయాన్ని సొంతం చేసుకున్నారు. ప్రతిపక్ష నేతలు నోట మాట రాని రీతి లో.. ఆమె తన అధికృతను ప్రదర్శించారు. బంగ్లాదేశ్ లో 298 ఎంపీ స్థానాలు ఉండగా.. హసీనా నేతృ త్వంలోని అవామీ లీగ్ కూటమి ఏకంగా 288 స్థానా ల్లో విజయంసాధించింది. విపక్షం కేవలం 7 స్థానాల్లో విజయం సాధించగా.. మరో ముగ్గురు స్వతంత్రులు గెలిచారు.కేసీఆర్ చెప్పిన రీతిలో హసీనా విజయం సాధించారని చెప్పాలి. ఇప్పటికే మూడు దఫాలుగా బంగ్లాదేశ్ ప్రధానిగా వ్యవహరిస్తున్న హసీనా.. నాలుగోసారి ప్రధానిగా ఘన విజయం సాధించటం ఒక ఎత్తు అయితే.. ప్రతిపక్షం మళ్లీ నోరు మెదపని రీతిలో దారుణ పరాజయానికి గురి అయ్యారు. ఒక దేశ ప్రధాని మూడు దఫాలుగా అధికారం లోకి వచ్చి.. నాలుగో సారి ఇంత భారీ మెజార్టీతో విజయం సాధించటం అంత తేలికైన విషయం కాదు.



బ్లెస్సింగ్స్ భక్తుడు..?

మహాశీర్వచనం చేయలేదని పురోహితులపై గవర్నర్ రచ్చ



(ప్రత్యేక ప్రతినిధి)

అనేకానేక జాతీయ స్థాయి కీలక కొలువుల్లో పనిచేసిన మన గవర్నర్ నరసింహన్ ఈ వయస్సులోనూ ఇప్పటికీ యాక్టివ్.. కాలానుగుణంగా ఆయన చూపించే రాజకీయపరమైన రాగద్వేషాలు అప్పడప్పడూ చర్చనీయాంశం కావచ్చు గానీ స్థూలంగా ఆయన జీవనపయనం అభినందనీయం. అయితే ఒక్క విషయంలో మాత్రం నరసింహన్ వైఖరి, చూపే ఆగ్రహం రెండు రాష్ట్రాల భక్తులకు మాత్రం చిర్రెత్తుకొ చ్చేలా ఉంటుంది... సహజంగానే ఆయన మంచి భక్తుడు. అనేకానేక పూజావిధానాలు ఏమిటో తెలుసు. ఆయనకు యాదాద్రి అధికారులపై, అర్చకులపై కోపం పెల్లుబికింది. ఆయ్ ఓ రాష్ట్ర ప్రథమ పౌరుడిని, గుడికొస్తే నాకు సింపుల్ ఆశీర్వచనాలు ఇచ్చి పంపిం చేస్తారా..? ఆగమ శాస్త్రం ప్రకారం గుడికి ప్రముఖులు వస్తే మహదాశీర్వచనం జరపాల్సి ఉండగా తూతూ మంత్రం ఆశీర్వచనంతో మమ అనిపించేసారా..? ఛలో, బాధ్యులంతా హాజరు కండి, మీ సంగతి తేల్చేస్తాను... అని రుస రుసలాడురుట!.. అయ్యా గవ ర్నర్ గారూ... దేవు డికి విశిష్ట భక్తుడు, సామాన్య భక్తుడు అనే తేడాలు ఉంటాయా..? తమరు ఆ గుడికి ప్రథమ పౌరుడికి దక్కాల్సిన ఆలయమర్యాదలు, విశేష ఆశీర్వచనాల కోసం వెళ్లారా..? లేక దేవుడి కోసం వెళ్లా రా.? ఆ అర్చకులు, అధికా రులు క్షమిం చరాని తప్పిదం చేశారా..? తలలు, తోకలు కత్తిరిద్దాం సరే... కానీ ఒక్క మాట.. మహ దాశీర్వచనం పొందే హక్కు ప్రముఖ భక్తులకే ఎందుకు దక్కాలి.? అసలు దేవుడి ముందు ఈ తేడాలు ఎందుకు ఉండాలి.? అసలు దేవుడికి ప్రియభక్తుడు అంటే ఎవరు..? హెూదాలో ఉన్న వాళ్లా..? మహదాశీర్వచనం పొందే స్థాయి ఉన్న వాళ్లా? నిజానికి భక్తిలో అంకితభావం ముఖ్య మా.? ఆడంబరం ముఖ్య మా..? అర్చకులు ఆ కాసేపు ఆ దేవుడిని కూడా విస్మరించి, ప్రముఖు లకు ఎదుట ప్రదర్శించే గౌరవప్రపత్తులతో ఆ భక్తి విలువ పెరుగు తుందా..? ఆ దేవుడి దానివల్ల ఎక్కువ కరుణా వృష్టిని కురిపిస్తాడా..? వ్యక్తిగా, భక్తుడిగా, పరిణతి కలిగిన ఆధ్యాత్మి కుడిగా ఇదెక్కడి ధోరణి..?అసలే వీవీఐపీ భక్తులు. బ్రేక్ దర్శ నాలు, పూజల వారీ రేట్లతో గుళ్లను కమర్షియలైజ్ చేసేస్తున్నారు... దేవుడి దయకూ, దర్శనానికీ కేటగిరీలు ఫిక్స్ చేసేస్తు న్నారు. ట్రస్టు బోర్డులను 'ట్రస్టు లెస్ బోర్డు లుగా, రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారుస్తున్నారు. పాలకుడు దేవుడి దగ్గరకొచ్చే బదులు, అర్చకులే అక్షితలు, ప్రసాదాలతో పాలకుడి కొలువుకు చేరి దేవుడి ఆశీస్సులను చేరవేస్తున్న విచిత్రాన్ని, ఇంగితరాహిత్యాన్ని సగటు భక్తుడు ఈసడిం చుకుంటూనే ఉన్నాడు... ఇవేకాదు, ఇంకా నానా అవలక్షణాలతో ఆలయ పవిత్రతను, ప్రశాంతతను దెబ్బతీస్తున్నారు. అన్ని ప్రముఖ గుళ్లలోనూ అదే ధోరణి. ఈ స్థితిలో 'అసలైన భక్తితత్వం' కాస్తోకూస్తో తెలిసి ఉంటుందను కున్న తమరే... ఈ ఆలయ మర్యాదల వ్యాపార ధోరణుల ప్రక్షాళన గురించి కాసింతైనా ఆలోచించడం లేదు సరికదా.. పొద్దున ఖైరతాబాద్ హనుమాన్ గుడి దగ్గర్నుంచి, తిరుమల దాకా అనేక ఆలయాల నిత్య దర్శనాలు, నిరంతర సందర్శనలతో మామూలు భక్తులకు కల్గిస్తున్న ఇక్కట్ల మాటేమిటి.? క్యూ లైన్లు ఆగిపోతే కలిగే ఇబ్బందుల మాటేమిటి..? వాళ్ల శాపనార్థాల నడుమ మీరు సంపాదించుకునే పుణ్యం ఎంత..? ప్రథమ పౌరుడిగా ఎవరైనా కాగలరు..? ప్రథమ భక్తుడిగా ఎందుకు వ్యవహరించలేరు..? అనగా అసలు ఏ ఆధ్యాత్మిక విశేషం లేని ఆ మహదా శీర్వచనాల తంతును ఎందుకిలా రచ్చ చేస్తున్నట్టు..?

ఏటీఎంలో నో క్యాష్ : ఎస్‌బీఐకి ఫైన్

న్యూఢిల్లీ : బ్యాంకుల సేవింగ్ ఖాతాల్లో మినిమం బాలెన్స్ లేకపోతే కస్టమర్లను ఛార్జీలతో బాదేయడం మనకు తెలిసిందే. అయితే ఏటీఎంలో సరిపడినంత నగదు ఉంచడంలో ఫెయిలైన అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంకు ఎస్‌బీఐకి భలే షాక్ తగిలింది. కస్టమర్ ఫిర్యాదును విచారించి వినియోగదారుల ఫోరం ఎస్‌బీఐకు జరిమానా విధించింది. అంతేకాదు ఇంటర్నెట్ ఫెయిల్యూర్, ఎస్‌బీఐ కస్?మర్ కాదు లాంటి కుంటిసాకులతో తప్పించుకోజూసిన బ్యాంకునకు మొట్టికాయలు కూడా వేసింది. వరాల్లోకి వెడితే రాయపూర్‌కు చెందిన వినియోగదారుడు ఏటీఎంలో నగదు విత్ డ్రా కోసం వెళ్లినపుడు నో క్యాష్ అవైలబుల్ మెసేజ్ వెక్కిరించింది. మూడుస్లారు ఇలాంటి చేదు అనుభవం ఎదురు కావడంతో చిర్రెత్తుకొచ్చిన సదరు కస్టమరు వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించారు. 2017 ఏడాదిలో మే, జూన్ నెలలో ఒకసారి, మరోసారి ఇలా మూడుసార్లు ఏటీఎంలో నగదు తీసుకోలేకపోయాననీ, ఈ వ్యవహారంలో తనకు న్యాయం చేయాల్సిందిగా కన్స్యూమర్ ఫోరంలో ఫిర్యాదు చేశారు.

అలహాబాద్ పేరు మార్పునకు కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ: కుంభమేళా ప్రారంభం కావడానికి 15 రోజుల ముందు ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలహాబాద్ నగరం పేరును ప్రయాగ్‌రాజ్‌గా మారుస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. రెండు నెలల క్రితమే యూపీ ప్రభుత్వం అలహాబాద్ పేరును చరిత్రాత్మక ప్రయాగ్‌రాజ్‌గా మార్చింది. తమ ప్రతిపాదనను ఆమోదించాలని కోరుతూ పది రోజుల క్రితం కేంద్ర హోం శాఖను యూపీ సర్కార్ కోరింది. దీనికి కేంద్రం ఆమోదం తెలిపింది ఈ నెల 15న మకర సంక్రాంతి రోజున ప్రయాగ్‌రాజ్‌లో మొదలయ్యే కుంభ మేళా మార్చి నాలుగో తేదీన మహా శివరాత్రితో ముగుస్తుంది.

మూడు విడుతల్లో ఎన్నికలు

తెలంగాణా పంచాయతీ పోరుకు నోటిఫికేషన్


మొదటి దశ. జనవరి 7 నుంచి 21 వరకు

రెండో దశ జనవరి 11 నుంచి 25 వరకు

మూడో దళ జనవరి 16 నుంచి 30 వరకు

పోలింగ్ రోజే కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎన్నిక

హైదరాబాద్, : పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మొత్తం మూడు విడుతల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ నాగిరెడ్డి ప్రకటించారు. మొత్తం 12,732 గ్రామాలు, 1,13,170 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,13,190 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో విడుత ఎన్నికలను 14 రోజుల్లో పూర్తిచేస్తామని చెప్పారు. మంగళవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చిందని ప్రకటించారు. ప్రభుత్వం కొత్తగా ఎలాంటి ప్రజాకర్షక పథకాలు ప్రకటించరాదని స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికే షన్ విడుదల చేశారు. రాష్ట్రంలో మొత్తం 12,751 పంచాయతీలు ఉండగా 17 గ్రామాలకు పదవీకాలం పూర్తికాలేదని, మరో 2 గ్రామాలకు సం బంధిం చిన కోర్టు కేసులు ఉన్నాయని తెలిపారు. దీంతో ఈ 19 గ్రామా లను మినహాయించి 12,732 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఈ మేరకు వివిధ శాఖల సమన్వయంతో



పటిష్ఠమైన ఏర్పాట్లు చేశామని చెప్పా రు. ఈ నెల 7వ తేదీ నుంచి మొదటి విడుత ఎన్నికలు ప్రారంభం అవు తాయన్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థు లు ఓటరు జాబితాలో వరుస సంఖ్య, ఎపిక్ కార్డుతోపాటు 18 రకాల గుర్తిం పు కార్డుల్లో ఏదైనా ఒకదానిని సమర్పించాల్సి ఉంటుందని చెప్పా రు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని, మధ్యా హ్నం 2 గంటల నుంచి లెక్కింపు ప్రారంభం అవు తుందన్నారు. ముందు గా వార్డుస్థానాల ఓట్లు లెక్కిస్తామని, ఆ తర్వాత సర్పంచ్ అభ్యర్థుల ఓట్లు లెక్కిస్తామని చెప్పారు. ఉప సర్పంచ్ ఎన్నిక సైతం అదేరోజు ఉంటుందని, చేతులు ఎత్తే పద్ధతిలో ఉప సర్పంచ్ ఎన్నిక జరుగుతుందని వివరించారు.

యూపీలో ఆవుల సంరక్షణకు కొత్త సెస్

ఆమోదించిన యోగి ప్రభుత్వం

లఖ్‌నవూ: ఉత్తర ప్రదేశ్‌లో ఆవుల సంరక్షణ కోసం కొత్తగా సెస్‌ను విధించనున్నారు. దీనికి రాష్ట్ర ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ కేబినెట్ ఆమోదం తెలిపింది. 'గో సంరక్షణ సెస్' పేరుతో దీన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఆవుల సం రక్షణకు పట్టణ, గ్రామీణ పౌర సంస్థల ఆధ్వర్యంలో తాత్కాలికంగా 'గోవంశ్ ఆశ్రయ్ ఆస్థల్'లను ఏర్పాటు చేసే ప్రతిపాదనలను కూడా మంత్రివర్గం ఆమోదించింది. అన్ని గ్రామాలు, పంచాయతీలు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఆవుల సంరక్షణ కోసం తాత్కాలికంగా షెడ్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రతి జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కూడా ఒక్కో షెడ్డులో వెయ్యి పశువులకు ఆశ్రయం కల్పించే విధంగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎక్సైజ్, ఇతర లాభదాయ కార్పొరేషన్స్‌పై 'గో సంరక్షణ సెస్' విధించనున్నట్లు తెలిపారు. చాలా మంది రైతులు తమ పశువులను వదిలేస్తున్నారని.. ఇలాంటి షెడ్ల వల్ల వాటికి ఆశ్రయం లభిస్తుందని, రోడ్లపై తిరిగే పశువులకు కూడా ఆశ్రయం కల్పించినట్లవుతుందని చెప్పారు. సంబంధిత విభాగాలు పరస్పర సహకారంతో ఆవుల సంరక్షణ చేస్తారని వెల్లడించారు.

ఐఐటీలో రీసెర్చ్ స్కాలర్ ఆత్మహత్య

చెన్నై : మద్రాస్ ఐఐటీలో విషాదం నెలకొంది. రీసెర్చ్ స్కాలర్ ఆత్మ హత్యకు పాల్పడింది. క్యాంపస్ లోని సబర్మతి వసతి గృహంలోని తన గదిలో విద్యార్థిని ఉరేసు కుంది. మృతురాలిని జార్ఖండ్ కు చెందిన రంజన కుమార్ గా పోలీసులు గుర్తించారు. రంజన కుమార్ ఖనిజ శాస్త్రంలో పీ హెచ్ డీ చేస్తోంది. సూసైడ్ నోట్ లభించలేదని పోలీసులు తెలి పారు. గతేడాది సెప్టెంబర్‌లో కేరళకు చెందిన శాహుల్ కోర్నాత్(23) ఇదే ఐఐటీ మద్రాస్ లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. నావెల్ ఆర్కిటెక్చర్‌లో శాహుల్ డిగ్రీ చేస్తున్నాడు. శాహుల్ గదిలో కూడా సూసైడ్ నోట్ లభించలేదు. 2016, జులైలో మహిళా రీసెర్చ్ స్కాలర్, ప్రొఫెసర్ భార్య ఆత్మహత్యకు పాల్పడ్డారు.

టీడీపీ రికార్డింగ్ డ్యాన్స్

ఎమ్మెల్యే సాక్షిగా మందేసి చిందేసిన తెలుగు తమ్ముళ్లు




నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని జరిగిన వేడుకలో టీడీపీ నేతలు... తమ స్థాయి మరిచి లేడీ డ్యాన్సర్లతో స్టెప్పులు ఇరగదీసేశారు. ప్రకాశం జిల్లా కనిగిరిలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్ లో జరిగింది. కొత్త సంవత్సరం సందర్భంగా టీడీపీ ఎమ్మె ల్యే కదిరి బాబురావు గెస్ట్ హౌజ్ లో పార్టీని ఏర్పాటు చేశారు. స్పెషల్ అట్రాక్షన్ కోసం ఓ రికార్డింగ్ డాన్స్ ట్రూప్ ను కూడా రప్పించారు. ఇంకేముంది తెలుగు తమ్ముళ్లు రంగంలోకి దిగారు. ఎమ్మెల్యే ఎదురుగానే.. పార్టీకి చెందిన నేతలు అమ్మాయిలతో కలిసి చిందులేయడం ప్రారంభించారు. టీడీపీ నేతలు భేరి పుల్లారెడ్డి - మున్సిపల్ చైర్మన్ చిన్న మస్తాన్ కూడా అమ్మాయిలతో చిందులేసిన వారిలో ఉన్నారు. బాధ్య తగల నేతలై ఉండి.. కనీస పద్ధతి పాటించకుండా వ్యవహరించిన టీడీపీ నేతల వైఖరిపై అక్కడికి వచ్చినవారంతా ముక్కున వేలేసుకున్నారు.

మాతృత్వమే గొప్పది




వాటికన్ సిటీ, : మాతృత్వం గొప్పదని, ప్రపంచంలోని అన్ని రకాల అశాంతులను పారద్రోలే శక్తి తల్లి ప్రేమకు ఉందని పోప్ ఫ్రాన్సిస్ అన్నా రు. మాతృత్వం, తల్లిప్రేమను కీర్తిస్తూ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. సెయింట్ పీటర్స్ బాసిలికా చర్చిలో ఆయన నూతన సంవత్సర వేడుకలను ప్రారంభించారు. ప్రేమలేక కలుషితమైన ప్రపంచంలో ప్రజలు తమ బాధను అధిగమించేందుకు దైవ శక్తికి మించిన మార్గం మరొకటి లేదన్నారు. ప్రపంచంలో ప్రతి బిడ్డను తల్లి నడిపిస్తుం దన్నారు. ఆ శక్తితోనే భవిష్యత్తులోకి అడుగుపెట్టాలని ఆయన ఆకాంక్షిం చారు. ప్రేమ, సోదరభావంతో మెలగాలన్నారు. తల్లులను చూసి మనం నేర్చుకోవాల్సిన విషయాలు చాలా ఉన్నాయన్నారు. హీరోయిజానికి తల్లి ప్రతీక అన్నారు. అనురాగం, అప్యాయత, కుటుంబ బంధాలను పెంచుకోవాలన్నారు.

నిలిచిపోయిన ఆరోగ్యశ్రీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచి పోయాయి. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో నిన్నటి(మంగళవారం) నుంచి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్ప త్రులు వైద్య సేవలను నిలపివేశాయి. ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రులకు ప్రభుత్వం 550 కోట్ల రూపాయల బిల్లులు చెల్లించకపోవడంతో వారు ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తుంది. ఈ విషయంలో 3 నెల లుగా ఆశా ప్రతినిధులు హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ దాదాపు 80వేల రోగుల క్లెయిమ్‌లను పెండింగ్‌లో పెట్టింది. ఆరోగ్యశ్రీ బిల్లులను నెల రోజుల్లో చెల్లిస్తామని చెప్పిన మంత్రులు, అధికారులు పట్టించుకో వడం మానేశారు. ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేసిన నెట్‌వర్క్ ఆస్పత్రులు వైద్యం కోసం వచ్చినవారిని వెనక్కి పంపిస్తున్నాయి. బిల్లుల చెల్లింపు విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందనే విమర్శలు వెలువెత్తుతున్నాయి.

స్మోకింగ్ డ్రికింగ్‌లో మనమే కింగ్



న్యూఢిల్లీ: పొగ తాగని వాడు దున్నపోతై పుట్టునన్నాడు మన గిరీషం.. పొగే కాదు.. ఇప్పుడు మందు తాగని వాడు కూడా అదే అంటున్నారు మోడ్రన్ గిరీషంలు.. ఆడవాళ్లు సైతం మద్యం సిగరెట్ ను కామన్ గా వినియోగిస్తున్న రోజులివీ.. అలాంటి ధూమపానం.. మద్యపానంలో మనోళ్లు టాప్ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. మద్యం..సిగరెట్ ఆరోగ్యానికి హానికరమని ప్రభుత్వాలు ధంకా బజాయిస్తున్నా సేవించేవారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతూనే ఉంది. మద్యంతోపాటు పొగకు అలవాటు పడుతున్నవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. విక్రయాల విషయంలోనూ రెండింటికీ పెద్ద తేడా ఉండడం లేదు. వివరంగా చెప్పాలంటే నిత్యావసర వస్తువుల్లో ఇవీ చేరిపోయాయన్నట్టు.

ఎన్ఐఎన్ సర్వేలో విస్తుపోయే నిజాలు

జాతీయ పోషకాహార సంస్థ(నేషనల్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ న్యూట్రిషన్) నిర్వహించిన సర్వేలో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. ప్రధానంగా మద్యం ధూమపానం సేవించడంలో మనోళ్లు మొదటి వరుసలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ఈ రెండు అతిగా తీసుకునే వారు ఉన్నట్లు తేలింది. సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో పొగతాగేవారు ఎక్కువగా ఉంటే తెలంగాణ ఐదో స్థానంలో నిలిచింది. మద్యం విషయానికొస్తే మాత్రం రెండు రాష్ట్రాలవారు పోటీ పడి రెండో స్థానాన్ని ఆక్రమించుకున్నారు. ఆహారపు అలవాట్లలో భారీగా మార్పులు రావడంతోపాటు మద్యం పొగ తాగడం వంటివాటికి ఎక్కువ మంది బానిసలవు తున్నట్లు తేలింది. ఫ్యాషన్‌గా మొదలు పెడుతున్నప్పటికీ అవి లేకపోతే కొంత మం ది ఎంతటి దారుణానికైనా సిద్ధపడుతున్నట్టు తేలింది..

రాష్ట్రాలవారిగా పొగ తాగేవారు..

మద్యం పొగ తాగేవారి వివరాలను రాష్ట్రాల వారీగా పరిశీలిస్తే పొగ తాగేవారిలో 40.6 శాతంతో పశ్చిమ బెంగాల్ మొదటి స్థానంలో నిలిచింది. తమిళనాడు రెండు కర్ణాటక మూడు న్యూఢిల్లీ నాలుగో స్థానాల్లో నిలిచియి. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మాత్రం ఐదో స్థానంలో ఉన్నాయి. ఇక స్మోకింగ్ తక్కువ నమోదైన రాష్ట్రాల్లో బీహార్ 3.9 శాతంతో చివరి స్థానంలో నిలిచింది. మద్యం విషయంలో అండమాన్ నికోబార్ అగ్ర స్థానంలో ఉంది. 51.3 శాతంతో మొదటి స్థానాన్ని సొంతం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ తెలం గాణ 37.4 శాతంతో రెండో స్థానంలో రాజస్థాన్ 16.9 శాతంతో మూడో స్థానంలో గుజరాత్ 12.4 శాతంతో నాలుగో స్థానాన్ని దక్కించుకున్నాయి.

అతిగా మద్యం సేవిస్తే ఆరోగ్యానికి ముప్పే

అతి ఎప్పుడూ ప్రమాదకరమే. అలాంటప్పుడు అతిగా మద్యం సేవించినా ఆరో గ్యానికి ముప్పు వాటిల్లడం ఖాయమంటు న్నారు ఎన్ఐఎన్ నిపుణులు. మద్యం ఎక్కు వైతే కొవ్వు రక్తపోటు షుగర్ ఊబకాయం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు. మందుతాగేవారికి సిగరెట్ అలవాటు కూడా ఉంటుంది. దాంతోపాటు సిగరెట్ లేకపోతే కిక్ ఉండదు. దీంతో రెండింటికీ బానిసలవుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పట్టణాల్లో ధూమపానం అలవాటు ఉన్నవారు 30 శాతం మంది స్మోకింగ్ కూడా చేస్తారని ఎన్ఐఎన్ సర్వేలో వెల్లడైంది.

ఇల్లు..ఉద్యోగం..అన్నీ ఫ్రీ

వెర్మాంటా..అగ్రరాజ్యం అమెరికా నుంచి మునుపెన్నడూ లేని ఆఫర్ వచ్చింది. వీసాల పేరుతో అనేక షరతులు విధిస్తున్న ఆ దేశంలో ఓ రాష్ట్రం మా ఇలాకాకు విచ్చేయండి.... ఉండటాకి ఇల్లు చేయటానికి ఉద్యోగం..ఖర్చు పెట్టుకునేందుకు భారీగా నగదు అన్నీ అన్నీ ఫ్రీగా ఇచ్చేస్తామంటు ప్రకటించింది. అదే అమెరికాలోనే వెర్మాంటా రాష్ట్రం. ఎందుకంటారా....అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా అన్ని సౌకర్యాలు ఉన్నా ఆ రాష్ట్రం జనాభా మాత్రం లేరు. అందుకే జనాభా పెంచుకునేందుకు వెర్మంటా రాష్ట్రం ఇన్ని పాట్లు పడతోంది. వింత వింత పథకాలను ప్రవేశపెడుతోంది. చాలా దేశాల్లో జనాభా పెరుగుదలను నియంత్రించేందుకు పలు నిర్ణయాలు తీసుకుంటుంటే..వెర్మంటా రాష్ట్రం మాత్రం జనాభాను పెంచుకోవటానికి నానా అగచాట్లు పడుతోంది.అక్కడి జనాభాలో వయస్సు మళ్ళినవారే ఎక్కువ. యువతరం లేకపోవడంతో పదహారు వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఎలాగైనా రాష్ట్రంలో జనాభా సంఖ్య పెంచాలనే ఉద్దేశంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఈ వినూత్న పథకాన్ని రూపొందించింది. వెర్మంటా రాష్ట్రానికి వెళితే ఆ రాష్ట్రానికి వెళితే ఉండడానికి ఇల్లు చేయడానికి ఉద్యోగం అన్నీ ఉచితమే. వెర్మాంట్ రాష్ట్రంలోని ఏ ఊరికెళ్ళి స్థిరపడాలనుకున్నా డబ్బులు ఎదురిచ్చి మరీ ఆహ్వానిస్తారు. కాస్తో కూస్తో కాదు..ఏకంగా ఏడు లక్షలిస్తారు. ఇదంతా కూడా ఆ ఊర్లో జనాభా పెంచేందుకు అక్కడి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం
గురువారం 3-1-2019

కరుణాకృపకటాక్షీ... పాహిమాం





విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మార్గశిర మాసోత్సవాలను పురస్కరించుకుని శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారికి ప్రతిరోజు నిర్వహించే చక్రనవర్నార్చన, లక్ష్మీ హెూమం, వేదపారాయణ, సప్తశతీపారాయణ, మహావిద్యా పారాయణ ఘనంగా నిర్వహించారు. అందులోను నూతన సంవత్సర ప్రారంభం కావడంతో భక్తుల తాకిడి మరీ ఎక్కువగా ఉంది. అమ్మవారిని దర్శించుకునే భక్తులకు దేవస్థానం



ఉచితంగా అన్నప్రసాద వితరణ చేసారు. సాంస్కృతిక కార్య క్రమాలు భక్తులను అలరించాయి. ప్రతిమంగళవారం నిర్వహించే సువర్ణ అష్టదళపద్మారాధన సేవలో 78మంది దాతలు పాల్గొని తరించారు. అలాగే సామూహిక లక్ష కుంకుమార్చనలో 15మంది ఋత్విక్కులు పాల్గొని నిర్వహిం చారు. మార్గశిర మాసానికి ఆఖరి గురువారం కావడంతో అమ్మవారికి సహస్రఘటాభిషేకం నిర్వహిస్తామని ఆలయ ఈవో ఎస్‌జెమాధవి తెలిపారు.

వజ్రపుకొత్తూరు మండలంలో జగన్ పాదయాత్ర



అలరించిన రంగవల్లులు







విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్వామి వివేకానంద 156 జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన ముగ్గుల పోటీలుముగిసాయి. ఈ పోటీలు శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాలనుంచి 200మంది మహిళలు పాల్గొన్నారని సంస్థ అధ్యక్షులు ఎస్ అప్పారావు తెలిపారు. దీనిలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు పాల్గొన్న ప్రతిఒక్కరికి కన్సొలేషన్ బహుమతులను ఈ9వతేదీన జరిగే కార్యక్రమంలో ప్రదానం చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎన్ పాత్రుడు, ఎంఎస్ హక్, కాశీ అన్నపూర్ణేశ్వరి మహిళా వాలంటీర్ల బృందం పాల్గొన్నారు.



రాష్ట్ర మంత్రులకు జగదీష్
నూతన సంవత్సర శుభాకాంక్షలు



అనకాపల్లి, న్యూస్‌లీడర్ : నూతన సంవత్సర వేడుకలలో భాగంగా రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి యనమల రామకృష్ణుడిని జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శ్రీవేంకటేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. అదే విధంగా చినరాజప్పను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి శ్రీవేంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడిని నర్సీపట్నంలో గల ఆయన స్వగృహంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శ్రీవేంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందించారు.

స్వాతి ప్రమోటర్స్ కార్యాలయంలో
ఘనంగా న్యూఇయర్ వేడుకలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్వాతిప్రమోటర్స్ కార్పొరేట్ కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో భాగంగా సంస్థ ఛైర్మన్ టీడీపీ నాయకుడు మేడపాటి కృష్ణారెడ్డి కేక్ కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరిలో నూతనోత్సాహాన్ని నింపాలని కోరుకుంటున్నా నన్నారు. విశాఖ ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ వేడుకల్లో ఉత్తర నియోజక వర్గానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు, వార్డ్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాల్లు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండీ రమేష్‌రెడ్డి, ఈడీ సురేష్‌రెడ్డి, టీడీపీ సీనియర్‌నాయకులు బత్తుల సంజీవనాయుడు, మేకా సత్యకిరయ్, విశాఖ అర్బన్ మహిళా అధ్యక్షురాలు అన్నంరెడ్డివాణి, అధికసంఖ్యలో కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థుల
అపూర్వ కలయిక



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : డాక్టర్ ఎల్‌బి కళాశాలలో 1995-98 విద్యాసంవత్సరాల్లో చదువుకున్న ఇంటర్, డిగ్రీ విద్యార్థినీ విద్యార్థులు స్థానిక సీబీఎం కాంపౌండ్ సమీపంలో ఉన్నమంత్రాస్ హెూటల్లో సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్య నేర్పిన గురువులను ఘనంగా సత్కరించాలని, పేదవిద్యార్థు లకు ఆర్థిక సహాయం అందించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.కష్టాల్లో వున్న తమ పాత స్నేహితుల్ని, పూర్వవిద్యార్థులను ఆదుకోవాలని తీర్మానించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ఒక సొసైటీని ఏర్పాటుచేసుకున్నారు. గౌరవాధ్యక్షునిగా ఎస్.చిరంజీవి, కోర్ కమిటీ ఛైర్మన్‌గా ఎస్. రాంబాబు, అధ్యక్షుడిగా డి. శివకుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా శైలజ, కార్యదర్శిగా డి. శ్రీనివాసరావు, ఉప కార్యదర్శిగా కె. రామకృష్ణ, ట్రెజరర్‌గా జి. రంగారావు, ఎక్జిక్యూటివ్ మెంబర్లుగా డి. సీతారాం, వి. పార్వతిని నియమించారు.

గణపతిశాస్త్రి విగ్రహాన్ని నెలకొల్పాలి

ప్రముఖ వైద్యులు పద్మశ్రీ కూటికుప్పల





విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్వాతంత్ర్య సమరయోధులు, కళాప్రపూర్ణ చర్ల గణపతిశాస్త్రి 110వ జయంతి ఉత్సవాలు ఆర్ష విజ్ఞాన పరిషత్, విశాఖ సారస్వత వేదిక సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పౌరగ్రంధాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు పద్మశ్రీ కూటికుప్పలసూర్యారావు ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణపతిశాస్త్రి యొక్క బహుముఖ ప్రజ్ఞా, సాహితీ సేవను, సేవానిరతిని కొనియాడారు. సిరిన్ రెహ్మాన్ మాట్లాడుతూ ఇటువంటి ప్రజ్ఞావంతుల జీవిత విశేషాలు అందరికీ ఆదర్శప్రాయమన్నారు. డాక్టర్ చర్ల మృదులకుమారి రచించిన సుశీల్ సత్యరస్ కబీర్‌దోవో (అమృతగుళికలు- వచనానువాదం) గ్రంధాన్ని ఎం మాధురి ఆవిష్కరించారు. ఈ గ్రంధంపై మంగుశివరామప్రసాద్ విశ్లేషించారు. చర్ల సాహితీ పురస్కారాన్ని టిపి నరసింహాచార్యులు ద్వారా సేవా పురస్కారాన్ని డా. శిరీన్ రహెమాన్‌కు సభాధ్యక్షుడు డా. డివిసుబ్బా రావు, మంగుశివరాంప్రసాద్ చేతులమీదుగా అందచే సారు. తెలుగు భగవద్గీత పద్య పఠనంలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909